నవంబర్ - 2017

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక మాస పత్రిక

**ప్రధాన సంపాదకులు :**

**రెవ.డా॥ కె. జోసఫ్**

**సర్క్యులేషన్ :**

**సామ్రాట్ కొడవటికంటి**

**చందా వివరాలు :**

సంవత్సర చందా రూ. 200/-

పోషక చందా రూ. 1500/-

జీవితచందా రూ. 5000/-

**చిరునామా :**

ఎడిటర్, పరిశుద్ధత

పోస్ట్‌బాక్స్ నెం. 28, క్లౌపేట, 6వలైను

ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా

ఫోన్: 08592-231281

సెల్ : 9704255416

**బ్యాంక్ అకౌంట్ వివరాలు :**

A/c Name: **K. Joseph**

A/c No.: **10957380353**

Bank: SBI Main Branch, Ongole

IFSC Code : SBIN0000890

## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | ఎడిటర్ | 02 |
| బర్నబా | కొడవటికంటి | 03 |
| దేవుడు-సిరి | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 05 |
| క్రైస్తవులు భయపడతగునా | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 06 |
| గుణవతి | శ్రీమతి రేచల్ జోసఫ్ | 09 |
| ఏడు సంఘాలు | బ్రదర్ కె. సామ్రాట్ | 11 |
| మోషే మామయ్య కథలు | రెవ.డా॥కె.జోసఫ్‌గారు | 14 |
| ఆచార్య ఆరార్కే మూర్తి సాక్ష్యము | | 16 |
| లోకంతీరు | ఇమ్మానియేల్ రాజేంద్ర | 20 |
| అక్షరయజ్ఞం - బైబిల్ క్విజ్ | శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు | 23 |


INDIA EVANGELISTIC & RELIEF FELLOWSHIP

**EVANGELISM**

- Church Planting
- Evangelistic Crusades
- Pastor's Seminars
- Youth Ministry
- T.V.Ministry
- Magazine Ministry
- Audio Ministry
- Jail & Prison Ministry
- IERF International Ministry
- Hanna Women Ministries

**RELIEF**

- Orphanage
- Child Development Centers
- Education (U.C.L.I. Schools)
- Widows & Lepers Care
- Medical Assistance
- Help in Natural Calamity
- Flood Relief
- Mobile Medical Ministry
- Children Care Ministry

# సంపాదకీయం.....



ప్రియ పరిశుద్ధత పాఠకులకు ప్రభువు నామమున శుభాభివందనములు.

'పరిశుద్ధత' మాస పత్రికను ఆదరిస్తున్నందుకు మీకు మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ప్రభువు రాకడకు గుర్తుగా ప్రపంచంలోని అనేక సంఘటనలు జరుగుతున్నాయి. దేశాల మధ్య గొడవలు ఏ క్షణాన్నైనా మరో ప్రపంచం యుద్ధం జరుగుతున్నంతగా ప్రబలుతున్నాయి. అంతేకాక, ప్రపంచమంతా కూడా క్రైస్తవులకు అనేక మంది శత్రువులు తయారవుతున్నారు. మన దేశంలో అయితే క్రైస్తవులకు గడ్డు పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అనేకచోట్ల క్రైస్తవులపై, పాస్టర్లపై, చర్చీలపై దాడులు జరుగుతున్నాయి. మతఛాందసవాదులు పనిగట్టుకొని మరీ క్రైస్తవ్యంపై బురదజల్లే కార్యక్రమాలు ముమ్మరంగా చేస్తున్నారు. క్రైస్తవ్యానికి మతరంగు పులిమి, బలవంతపు మతమార్పిడులు చేస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. క్రైస్తవులు శాంతికాముకులు కాబట్టి, దాడులు చేసే వారికోసం ప్రార్థన చేస్తూ, శాంతియుతంగా తమ నిరసనను తెలియజేస్తున్నారే తప్ప, ఎక్కడా ఎదురుదాడులు చేయడం లేదు. సాతానుడు గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని చూస్తూ క్రైస్తవ్యంలోకి అబద్ధ బోధకులను ప్రవేశపెట్టి క్రైస్తవ్యాన్ని భ్రష్టుపట్టించాలని పథకం పన్నాడు. ఈ మధ్యకాలంలో అబద్ధబోధకులు వెలుగులోకి రావడం వలన మతఛాందస్సవాదులు క్రైస్తవ్యంపై ఎక్కువగా దాడి చేయడానికి పూనుకున్నారు. మతఛాందస్సవాదులు సోషల్ మీడియా అయిన యూట్యూబ్, ఫేస్‌బుక్, వాట్సాప్‌లలో క్రైసవ్యాన్ని టార్గెట్ చేసి బైబిలు గురించి, యేసుక్రీస్తు గురించి అబద్ధ ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో క్రీస్తును విశ్వసించే ప్రతి ఒక్కరూ ప్రార్థించాల్సిన సమయం వచ్చింది. పరిశుద్ధత పాఠకులందరూ ఈ విషయాల గురించి ప్రార్థించమని కోరుతున్నాను.

దయచేసి చందా కట్టని వాళ్ళు, మీ సంవత్సర చందా కట్టి పత్రిక అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరుచున్నాను. మీరు నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేయదలచి నట్లయితే మా అకౌంట్ నంబర్‌కి ట్రాన్స్‌ఫర్ చెయ్యండి. K. Joseph, A/c No. 10957380353, SBI Main Branch, Ongole, IFSC Code SBIN0000890. మీరు ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేసినట్లయితే దయచేసి మాకు **9440217726** నంబర్‌కి ఫోన్ చేసి చెప్పండి లేదా మీ పేరు, పత్రిక అడ్రస్ లేబుల్ మీద మీ సీరియల్ నంబర్, ట్రాన్స్‌ఫర్ చేసిన మొత్తం SMS చెయ్యండి. దేవుడు మిమ్మును సదాకాలము దీవించును గాక! ఆమెన్!

–ఎడిటర్

**K. Joseph, SBI Main Branch, Ongole**
**A/c No. 10957380353**

| సీరియల్ నంబరు | |
|---|---|

**సీరియల్**

1

# తిమోతి

**(అపొస్తలుడు మూడవభాగం)**

**– కొడవటికంటి**

**ఉదయాన్నే ఇంకా తెల్లవారకముందే నిద్ర మేలుకొన్నాడు. ప్రతిరోజు నిద్రలేవగానే ప్రక్కన ఉన్న మంచం మీద పండుకొని ఉండే బర్నబా వైపు చూచి అతనిని నిద్రలేపటం అలవాటు. ఈ రోజు ఆ మంచం ఖాళీగా ఉంది. ఒక్కసారిగా హృదయం కృంగిపోయింది. ఎంతో అగాధంలో నుండి పైకి చూస్తున్న వానివలె పౌలు చూపులు మారిపోయాయి. రాత్రి జరిగిన సంగతులన్నీ వరుసగా జ్ఞాపకం వస్తున్నాయి. నిన్నటికి ఈ రోజు ఇలా మారుతుందని తనెన్నడూ ఊహించలేదు. తనే కాదు బర్నబాకాని, ఇతరులు కాని తాము ఇలా విడిపోతామని కలలో కూడా ఊహించలేదు. ఏదో, ఎక్కడో అదృశ్య హస్తం అకస్మాత్తుగా వచ్చి బర్నబాని తన నుండి దూరం చేసింది.**

ఇది దేవుని చిత్తమా? అనే సందిగ్ధత నిన్నటి నుండి ప్రతి నిమిషం తనను వేధిస్తూనే ఉంది. చిన్ననాటి నుండి, తార్సులోని తల్లిదండ్రులను విడిచి విద్యాభ్యాసము నిమిత్తం గమలియేలుగారి దగ్గర చేరిన నాటనుండి, ప్రియమిత్రునిగా ఉన్నవాడు. తను ప్రభువును అంగీకరించి అరేబియా దేశములో ఉండి యెరూషలేము లోని శిష్యులను కలిసికోవ టానికి ప్రయత్నిస్తే, బర్నబా తప్ప ఎవరూ తనను నమ్మలేదు. పది సంవత్సరాలు ఒంటరి జీవితం, తార్సులో ఉండి సహవాసం లేక, ఒంటరిగా ప్రభువు సేవ చేసిన రోజులలో దొరకని నెమ్మది, ఆదరణ బర్నబా తార్సుకు వచ్చి అంతియొకయకు తీసికొని వచ్చి ఇచ్చాడు. సిద్ధాంతాలలో కాని అలవాట్లలో కాని, ఆచారాలలో కాని తనకున్న మితవాదంలో బర్నబా ఎప్పుడు తననంటియున్నాడు.

మంచం మీద నుండి లేచి గదిలోనే అటు ఇటు పచార్లు చేయ సాగాడు. ఇప్పుడు బర్నబా సహవాసం లేని లోటు ఎలా పూడుతుంది? బర్నబా లేకుండా ఈ పదకొండు సంవత్సరాలలో ఒకరోజైనా తను గడపలేదు. మీరా మరణించినప్పుడు తను పొందిన దుఃఖము కంటే బర్నబా ఎడబాటే అమితమైన వ్యధ కలుగజేస్తుంది. బర్నబాతో కలిసి జీవించిన జీవితం కంటే భార్య అయిన మీరాతో గడిపిన రోజులు ఎంతో తక్కువ.

సీల గదిలోకి వచ్చాడు. సీల ఎంతో నిదానస్తుడు. ఎంతో అవసరమైతే కాని నోరు విప్పడు "బర్నబా మార్కుతో కలిసి కుప్ర వెళ్లిపోయాడు" అన్నాడు తనలో తాను గొణుక్కుంటునట్లు. పౌలు మౌనంగా విన్నాడు.

"మన ప్రయాణం కొరకు ఏర్పాటు చెయ్యమంటారా? సంఘ పెద్దలు పది గంటలకు మందిరములోనికి వస్తారు. అక్కడ మన కొరకు వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు" అన్నాడు సీల.

"మన ప్రయాణం తార్సు వైపు. గుర్రపు బగ్గీలోకాని, కాలినడకన కాని దారిలో సంఘాలను దర్శిద్దాం" అన్నాడు పౌలు. సీల బయటకు వెళ్లిన తర్వాత ఆ గదిలో తనొక్కడే మిగిలిపోయాడు. ఔను తను ఒక్కడే, ఒకప్పుడు అనేకులకు నాయకుడు, ఇప్పుడు ఒకరి తర్వాత ఒకరు తనను ఒంటరివాణ్ణి చేస్తున్నారు.

ప్రయాణానికి కావలసిన సరంజామాతో గదిలో ప్రవేశించాడు సీల. "సహోదరులు కూడుకొన్నారా?" అని అడిగాడు పౌలు. ఔనని తలూపాడు సీల. పౌలు లేచి తల మీద పాగా పెట్టుకొని మందిరానికి వచ్చేటప్పటికి అప్పటికే మనయేసు, లూకియ, సుమియోను ఇంకా కొందరు సంఘ పెద్దలు పౌలు కొరకు వేచియున్నారు. పౌలు రాగానే అందరూ మోకరించి ప్రార్థించి తర్వాత కొంచెం సంతోషంతోను, ఎడబాటును ఊహించి కొంత విచారంతోను సాగనంపారు.

అంతియొకయ పట్టణం దాటటానికి దాదాపు గంట సమయం పట్టింది. పట్టణం దాటిన తర్వాత అంతా

నిర్మానుష్యంగా ఉంది. పట్టణం ఎంత సందడిగా ఉందో బయట అంత నిశ్శబ్దంగా ఉంది. “టిబ్బేరా వచ్చేదాక ఇలాగే వుంటుంది” అన్నాడు పౌలు సీలవైపు చూస్తూ చేతికర్రతో మధ్య మధ్యలో నేలను మీటినట్లుగా నడుస్తూ.

యెరూషలేము వాసియైన సీలకి ఈ ప్రాంతమంతా భయంకరంగా కనబడింది. ఈ ప్రాంతంలో మనుష్యులు ఎలా జీవిస్తున్నారో? అనుకున్నాడు. పౌలుగారి స్వంత ప్రాంతమైనందువల్ల ఆయనకు అలవాటే అనుకున్నాడు. ఓడలో తార్సు వరకైనా వెళితే బాగుండేది అనుకున్నాడు. కాని పౌలు తార్సు వరకు ఉన్న గ్రామాలలో ఉన్న శిష్యులను చూడాలన్న కోరిక వలన నడవాల్సి వచ్చింది. సరైన గ్రామాలు కూడ లేవు.

ఎలాగైతే నేమి అంతియొకయ నుండి బయలుదేరిన నెల రోజులకు గాని తార్సు చేరలేదు. ప్రయాణమంతా అనేక మజిలీలు ఒక్కొక్క గ్రామంలో రెండు రోజులైనా విడిది చేయటం వల్ల శరీరం అంతగా అలసట చెందలేదు.

తార్సు పట్టణం సమీపించే కొద్ది పౌలు హృదయం బరువెక్కుతుంది. మీరాలేని తార్సుకు వెళ్ళటం ఇదే మొదటిసారి. తార్సులోని శిష్యులను సమకూర్చి వారిని బలపరచి, సంఘ పెద్దలను ఏర్పరచాలన్న తలంపు లేకపోతే అసలు తార్సు వెళ్ళటం బొత్తిగా ఇష్టంలేదు. పదిహేను సంవత్సరాల కుటుంబ జీవితంలో తను బర్నబాతో కలిసి అంతియొకయ మొదటిసారిగా వచ్చేంత వరకు మీరా సహవాసం తనకెన్నో అనుభూతుల కాలవాలమై యున్నది. బాల్యావస్థలోనున్న క్రీస్తు సంఘ స్థాపనలో తను ఎదుర్కో వాల్సిన కపట సోదరుల మాయావేషాలు, అనేక బాధ్యతలలో మీరాని కొంత అలక్ష్యం చేసినట్లు తన హృదయంలో ఏ మూలనో ఒక బాధాపూరిత వ్యధ మాటిమాటికి తనను కలచివేస్తుంది.

ఏదిఏమైనా జరిగిపోయిన జీవితం, అది తిరిగి రాదు. ఆ జ్ఞాపకాలను తప్పించుకోవటం అంత తేలికైన విషయం కాదు. తన జీవితంలో ఏ సన్నివేశమైనా అది ఎంత కష్టమైనదైనా “సౌలా, సౌలా, నీవేల నన్ను హింసించు చున్నావు” అని పలుకుచున్న ప్రభువు ముఖం గుర్తు చేసుకున్నప్పుడు మిగిలినవన్నీ ఎంచదగినవిగా అనిపించటం లేదు. తార్సులో ఉన్న నాలుగు రోజులు ఎక్కువ సమయం షమయతోను సంఘస్తులతోను కలిసికొని వారితో సంప్ర దించి సంఘంలో కార్య నిర్వాహకులను ఏర్పరచుటలోనే ఎక్కువగా గడిపినా సాయంకాలం పండుకోవడటానికి ఇంటికి వస్తే హృదయం బరువెక్కి పోయేది. దాదాపు అక్కడున్న అన్నీ రాత్రులు నిద్రలేమితోనే గడిచినవి. కిలికియ ద్వారాలు అనబడే కొండల మధ్యగా వేయబడిన రాచబాట చాలా పెద్దది. ఆసియ మైనరు నుండి మెసపతో మియాకు వర్తకము చేసే బండ్లు, సైనికుల వాహనాలు ప్రయాణీకుల వాహనాలు తిరుగుతుంటాయి.

తార్సులోని తన ఇంటి నుండి బయలుదేరేటప్పుడు తన బావమరిది తాహతు ఇచ్చిన పైకం తన దగ్గర ఉంది. ప్రయాణీకుల బండి ఈకొనియ వరకు వెళ్తుంది. సౌలు, సీల అందులో ఎక్కారు. అక్కడక్కడ గుర్రాలకు కొంచెం విశ్రాంతి నిమిత్తం బండి ఆగింది. అయినప్పటికి రాత్రి ఎనిమిది గంటల సమయంలో దెర్బేకు చేరారు. అక్కడ సహోదరులందరు కూడి వచ్చారు. ఆ రాత్రి సుఖమయమైన విశ్రాంతి. ఉదయం దెర్బే విధులలో సీలతో కలసి శిష్యులను దర్శించ వెళ్ళినప్పుడు చాలమంది క్రొత్తవారు సంఘంలో చేర్చబడినట్లుగా తెలుసుకున్నాడు. తను ఇంతవరకు చేసిన సువార్త దండయాత్ర లన్నింటిలో దెర్బే పట్టణమొక్కటే ఎంతో స్నేహపూరిత వాతావణంలో సువార్త నంగీకరించింది. **(సశేషం)**

| మీరు బ్యాంక్ అకౌంట్ ద్వారా చందా పంపవలసిన బ్యాంక్ అకౌంట్ వివరాలు | |
|---|---|
| **Name** | **: K. Joseph** |
| **A/c Number** | **: 10957380353** |
| **Bank** | **: State Bank of India Main Branch, Ongole** |
| **IFSC Code** | **: SBIN0000890** |

మీ చందాను నెట్‌బ్యాంకింగ్ ద్వారానే పంపాలి. చందా పంపిన తర్వాత 9440217726 కి ఫోన్ చేసి చెప్పాలి లేదా మీరు కట్టిన మొత్తము, ట్రాన్సాక్షన్ నంబరు మెసేజ్ చెయ్యాలి.

# దేవుడు - సిరి

మానవ జీవితం జన్మించిన నాటినుండి మరణించేంత వరకు విశ్వాసంలో పడిపోవడం, లేచి నిలుచోవడంతోనే సరిపోతుంది. దోగాడే బిడ్డ లేచి నడవాలని ప్రయత్నించి పడిపోయి లేచి ఇతరుల సహాయంకాని బల్ల, మంచం పట్టుకొని నడక మొదలుపెట్టి చివరికి ధైర్యంతో విశ్వాసంతో నడవటం తర్వాత పరుగెత్తడం మొదలవుతుంది. అదే విధంగా మన జీవితం సాఫీగా నడవటానికి మన విశ్వాసమే కారణం అవుతుంది. బస్ డ్రైవర్ మీద విశ్వాసం లేనివారు బస్‌లో సందేహిస్తూ కీడు శంకిస్తూ సంతోషంగా ప్రయాణం సాగించలేరు. మన దేవుని మీద మనం పెంచుకొని స్థిర పరచుకున్న జీవితమే మనకు నిలకడ నెమ్మది ప్రసాదిస్తుంది.

దేవుని నమ్మవా? అని అడిగితే నిజంగా నాకు దేవుడంటే భలే నమ్మకం అని అంటారు. మరి ఆయన చెప్పినట్లుగా చేసి ఎందుకు సంతోషంగా సమృద్ధిలో జీవించవు అని అడిగితే వాళ్ళకి కోపం వస్తుంది. నీవు సంతోషంగా ఉన్నావా? సమృద్ధిలో ఉన్నావా? అని అడుగుతారు. అవును, నేను సమృద్ధిలో ఉన్నాను. నాకు వచ్చే రాబడి, ఆదాయం అంతా మనుష్యుల ద్వారానే జరుగుతుంది. అయితే నాకు ఇచ్చేవాళ్ళు యేసుప్రభువు చెప్తేనే ఇస్తారు ఎంత ఇస్తారు అంటే నేను ఆశ్చర్యపోయేటంత ఇస్తారు.

నేనెక్కడికి వెళ్ళినా, ప్రసంగం చేసినా, నేను సర్వ సమృద్ధిలో ఉన్నానని, నా గిన్నె నిండి పొర్లుచున్నదని చెబుతాను. ఇది యదార్ధం కూడా! అయితే ఈ సంగతి విన్నవాళ్ళు ఈయన సర్వసమృద్ధిలో ఉన్నాడు కనుక ఈయనకు చందా ఇవ్వనవసరం లేదు, లేకుంటే ఇంత చందా ఇవ్వనవసరం లేదు, కొద్దిగా ఇస్తే చాలు అని అనుకుంటారన్న ఆలోచన లేదు. ఎందుకంటే మనుష్యుల ద్వారా నాకు ఇప్పించబడుతున్నప్పటికి దేవుడు వారిని ఇవ్వమని ప్రేరేపిస్తే ఇవ్వకుండా ఎలా ఉండగలరు? వాక్య బోధకుడయినా, వాక్యము వినేవారైనా ఎవరైనా సరే ఆశీర్వదింపబడాలంటే వారి హృదయం విశాల పరచ బడాలి. ధాతృత్వము వారి మంచి గుణాలలో మొదటిదై ఉండాలి. అంటే ఇతరులకు ఇచ్చే ప్రేరేపణ దేవుడు మన హృదయాలలో కలిగించగానే ఆలోచించకుండా దేవుని యందలి విశ్వాసముతో, మన లేమిలో మనకు కలిగిన జీవనమంతయు ఇవ్వవలసియున్నది.

ఇది సాధ్యము కాదు. గాని విజయవంతమైన ప్రయోగము. ఈ ప్రయోగము (ప్రాక్టికల్)లో ఎవరైనా దేవుని మీద విశ్వాసముతో ప్రయోగము చేస్తే తప్పక జయకరమైన జీవితములో ప్రవేశిస్తారు. టెన్షన్ ఉండదు. రోగశయ్య ఉండదు.

బీదలను కటాక్షించువాడు ధన్యుడు ఆపత్కాలమందు యెహోవా వానిని తప్పించును. యెహోవా వానిని కాపాడి బ్రతికించును, భూమి మీద వాడు ధన్యుడగును. వాని శత్రువుల ఇచ్ఛకు నీవు వానినప్పగింపవు. రోగశయ్య మీద యెహోవా వానిని ఆదరించును. రోగము కలుగగానే నీవే వానిని స్వస్థపరచుదువు. ఇది కదా విశ్వాసమంటే!? డాక్టరు చెయ్యి ఎటుపోతే అటు మందులు రాసి పడేస్తే మనం అనుమానించకుండా ఆలోచించకుండా కొనుక్కుంటాము. అయితే యెహోవా చెప్పిన విధముగా బీదలను కనికరిస్తే మందులు మ్రింగకుండా స్వస్థత.

అయితే దేవుని యందలి విశ్వాసము ఉన్నదా? చిన్నపిల్ల నడక ప్రాక్టీసు చేసినట్లుగా మనం చేసే దానధర్మాలు ప్రతినెల మన శక్తికి మించిన వాటివలె మనకు కనిపించినప్పుడు అలా బీదలను కటాక్షించడం అలవాటు చేసుకొంటే మనకంటే ధనవంతుల కంటే మనం ఎంత ఎక్కువ ఇతరులకు ఇస్తామో అంత ధనవంతులమవుతాము. ఇతరులకు ఇచ్చేవారి ముఖం చూడండి. వారి వయస్సుతో సంబంధము లేకుండా వారిని చూసినప్పుడు మన మనస్సు ప్రశాంతమవుతుంది.



# క్రైస్తవులు భయపడతగునా?

రెవ.డా॥ కె.జోసఫ్

భయాన్ని ఎలా పారద్రోలాలో మీకు నేను చూపిస్తు న్నాను. విశ్వాసము, ప్రేమ భయాన్ని పారద్రోలును. క్రైస్తవ జీవితములో విశ్వాసానికి సరియైనది మరొకటి లేదు కనుక నేను విశ్వాస సూత్రాల మీద నడిపిస్తున్నాను.

రోమా 5:2. **2. మరియు ఆయన ద్వారా మనము విశ్వాసము వలన ఈ కృపయందు ప్రవేశము గలవారమై అందులో నిలచి ఉండి దేవుని మహిమపర్చటానికి నిరీక్షణను బట్టి అతిశయపడుచున్నారు.**

పైన చెప్పిన వచనమును బట్టి కృప వలన మనము సమస్తము ఆయన కృపను విశ్వాసము ద్వారా పొందు చున్నాము. ఈ జీవితములో మనము పరిపాలించేది కృపవలననే.

రోమా 5:17 **– మరణము ఒకని అపరాధము మూలమున వచ్చినదై ఆ యొకని ద్వారానే యేలిన యెడల కృపాబాహుళ్యమును నీతి దానమును పొందువారు జీవముగలవారై మరి నిశ్చయముగా యేసుక్రీస్తను ఒకరి ద్వారానే ఏలుదురు.**

కాబట్టి–దేవుని గూర్చి మనము విస్తారముగా తెలుసుకొనే కొలది ఎక్కువ కృపలోనికి వెళ్తాము. మనము నాలుగు సువార్తలతో బాగా పరిచయము కలిగి ఉంటే ఆయన ఏ పరిస్థితిలో ఎలా ప్రవర్తించాడో తెలుసుకొని యేసులాగా ప్రవర్తిస్తాము.

భయాన్ని పోగొట్టుకొనే విషయాలు ఎక్కువగా మాట్లాడుకున్నాము. ఇప్పటికి నేను ఇక్కడ ఆగి, నేను విశ్వాసములో ఎత్తునుండి ఇంకా ఎత్తుకు ఎదగటానికి దేవుని వాక్యాల్ని రాత్రింబవళ్ళు ధ్యానము చేస్తాము. యేసుప్రభువు రాకడలో మనం ఎత్తబడటానికి కావలసిన కృప పొందుతాము. నీవున్న పరిస్థితులలోనే ఉండి దేవుని వాగ్ధానాలను తెలుసుకొంటు విశ్వాసాన్ని పెంచుకుంటూ పాపులమీద దేవుని కోపము మండినప్పుడు ఆ గుంపులో నీవు లేవని ప్రజలకు తెలుసా. ఇప్పుడు లోకములో ఏమి జరుగుతుందోనని నీ కన్నులు అటు త్రిప్పవద్దు. ఈ లోకములో జరుగబోయే చెడ్డకార్యాలలో పడిపోకుండా తప్పించే దేవుని వాగ్ధానాలను ధ్యానించవలసి ఉంది.

సత్యము నాదరించు నీతిగల జనము ప్రవేశించునట్లు ద్వారము తీయుడి.

**ఎవని మనస్సు నీ మీద ఆనుకొనునో వానిని నీవు పూర్ణశాంతిగలవానిగా కాపాడుదువు. (యెషయా 26:2)**

యేసు మీదనే మనసు ఆనుకొని దేవుని వాగ్ధానాలను ఎల్లప్పుడు మననం చేసుకుంటూ మరల మరల తలచు కుంటూ మన మనస్సు ఆత్మ దేవుని మీద లగ్నమగునట్లు ఆచరించండి.

## మూడవ భాగం

ప్రపంచములోని అనేక ప్రాంతాలలో అనేక విధములుగా క్రైస్తవులు హింసించబడినందున, ఈ భయానక వాతావరణ మును ఎలా జయించాలో ఒక పద్ధతిని నేర్చుకుంటున్నారు. భయం నిన్ను ముట్టడించినపుడు దానికి ఎదుర్కొనే విధానమును మీకు నేర్పించటమే నా ధ్యేయము. విశ్వాసము వలెనే భయము కూడా మానవ ఆత్మలో నివశిస్తూ ఉంటుంది. దేవుని దగ్గరనుండి మనకు విశ్వాసము ఏ విధముగా కలుగుతుందో అదే విధముగా భయమను దయ్యాలు మనకు కనిపిస్తుండిరని బైబిలు గ్రంధము ద్వారా మనము తెలుసు కొంటున్నాము.

యోబు 3:25. **25 – ఏది వచ్చునని నేను బహుగా భయపడితినో అదియే నాకు సంభవించుచున్నది.**

**నాకు భీతి పుట్టించినదే నా మీదకు వచ్చుచున్నది.**

పై విషయాన్ని బట్టి నీవు దేని గురించి అయినా భయపడితే అదే నీకు సంభవించుచున్నది. అంటే విశ్వాసము కూడా కలుగుచున్నది. మార్కు సువార్త 4:41లో యేసు శిష్యులు ఏ విధముగా మిక్కిలి భయపడ్డారో అదే విధముగా యోబు భయపడటం కాదు గాని మిక్కిలి భయపడ్డాడు. తన కుటుంబాన్ని – ఆస్థిని పోగొట్టుకొనే విషయం – కాదు, తనను విడిచిపోతారేమోనని భయపడియున్నందున ఆ భయమే అయస్కాంతములాగా తన జీవితాన్ని లాగివేసినది.

భూమి మీద అప్పుడు నివశిస్తున్న మనుష్యులందరిలో యోబు నీతిమంతుడే – కాని దేవుని యందలి విశ్వాసముతో ఆయన తన లోక సంపదను తన కుటుంబాన్ని ఆయన కాపాడుతాడని నమ్మిక. అవి పోతాయేమోనని భయపడ్డాడు. అతనికి విశ్వాసము ఉన్నది. కాని అది తప్పు దారిలో ఉన్నది. తన సమకాలీనులలో యోబు ఒక్కడు నీతిమంతుడై యుండెనని బైబిలు చెప్పుచున్నది. కాని దేవుడు తనను కాపాడి ధనవస్తు రూపములో తనను ఆశీర్వదించుతాడనే విశ్వాసంతో జీవించుట లేదు. అతనికి విశ్వాసము ఉన్నది. కాని ఆ విశ్వాసము సరికాని స్థితిలో ఉన్నది. తన దీవెనలను ఏదో కీడు వచ్చి నాశనము చేస్తుందని నమ్ముతున్నాడు. వ్యతిరేక స్థితిలో ఉన్న అతని విశ్వాసము కీడు కలుగుజేస్తుంది. అతనికి విపత్తు కలుగజేయుట దేవుడు మనలో భయమును గురించి – అది ఎంత నాశనము మనకు కలిగిస్తుందో నేర్పించాడు.

తిరిగి జన్మించిన ప్రతి క్రైస్తవునికి దేవుని యెడల మనం ఉంచవలసిన విశ్వాసమును ఎంతో కొంత గ్రహించి యున్నాడు. (రోమా 12:12) దానిని మనము వృద్ధి చేసుకొనమని ఉన్నది. విశ్వాసమును కలిగి యుండుట మాత్రమే మనకు మరణ భయమును జయించగలుగు తున్నాము. దీనిని మనకు విశదపరచుటకే మనుష్య కుమారుడు ప్రత్యక్ష పరచబడ్డాడు.

హెబ్రీ 2:14,15. **కాబట్టి ఆ పిల్లలు రక్త మాంసముగల వారైనందున ఆ ప్రకారము మరణము యొక్క బలముగల వానిని అనగా అపరాధిని మరణము ద్వారా నశింపజేయుట కును జీవితకాలమంతయు మరణభయమునకు లోబడిన వారిని విడిపించుటకును ఆయన కూడ రక్తమాంసములతో పాలివాడాయెను.**

పై వచనమును బట్టి మరణభయము బంధకముల లోనికి నడిపిస్తుంది. భయము బంధకము కలిసి వెళ్తుంటాయి. ప్రజలు అన్నిటికి భయపడుతుంటారు. తమ ఉద్యోగము తమ కారు తమ వస్తువులు ఇంకా ఎన్నో పోతవేమోనని భయపడు తుంటారు భయము ప్రతిచోట కనపడుచున్నది. ప్రజలు భయభ్రాంతులైనపుడు శత్రువుకు అది సంతోషకరమైన సన్నివేశము. ఎందుకంటే ఆ ఇంట్లో ప్రవేశించుటకు అతనికి ఆహ్వానము దొరికినది. అయినను హెబ్రీ పత్రికలో చెప్పబడిన విధముగా సాతాను అతని శక్తులనుండి రిక్తునిగా చేయబడ్డాడు. సాతానుడు పడగొట్టబడినవాడయినందున అతని మీద మనకు అధికారము కలదని క్రైస్తవులు ఎరుగక సాతానుని బంధకములలో బంధించబడియున్నారు.

నీవు నీ దారిన సంతోషంగా ఉండగా ఒక్కసారిగా నిన్ను భయభ్రాంతులను చేసే ఆలోచనలు ఒక్కసారిగా నిన్ను ముంచెత్తుతాయి. నువ్వేదో తప్పు చేసినందు వలన కాదు. సాతానుడు ఇటువంటి ఆలోచనలు నీలో కలిగించి నిన్ను భయములో బంధించాలని ప్రయత్నిస్తున్నాడు. కాబట్టి వాటిని నీలో ప్రవేశింపనీయకు. భయములచే ఓడించబడకుండా పరి.పౌలుగారు కూడా పోరాడవలసి వచ్చింది. (2కొరింథి 7:5) కాని ఆయన గెలిచాడు. అందుకు పర్యవసానముగా తన పరుగును విశ్వాసము ద్వారా గెలిచాడు. ఎందుకనగా ఆయన మరణ భయమును గెలిచాడు. దానికి మరణమును ఆయన ఆహ్వానించాడు. ఎందుకంటే తన ఇంటికి తను వెళ్ళాలని ఆశించాడు.

మనకు బదులుగా యేసు మరణించినందువలన మనము మరణ భయము అను బంధకముల నుండి విడిపించ బడ్డాము. అందువలన మనము జీవముగల దేవుని బిడ్డలముగా ఆయన మనలను ఎక్కడ నిలపి దేవునిపనిని చేయమన్నాడో అది నెరవేర్చుటకు మనకు ధైర్యము కలుగుచున్నది. దేవుని వాక్యమును ధ్యానించుట ద్వారా మనము ఎచ్చట నిలబడ్డామో తెలుసుకొనవలసిన బాధ్యత మనపై ఉన్నది. దేవుని వాక్యమును కలిగియుంటేనే బలమైన విశ్వాసమును అభివృద్ధి చేసుకొనగలము. దేనిమీదనయితే మనము ఎక్కువగా లగ్నమైయుంటామో అది మన ముగింపును సూచిస్తుంది. భయాందోళనలతో సరియైన

మాటలు పలుకుట మన శోధనలో మనలను విమోచింప లేదు. అందువలన దేవునితో మనము వ్యక్తిగత ఆరాధనలో సమయమును గడిపి ఆయనను స్తుతిస్తూ ఆయన కార్యములో మునిగిపోవాలి.

దేవుడు తన పూర్ణశక్తితో వారిని కాపాడుతాడని వాగ్దానంతో వాగ్దాన భూమిలో ప్రవేశించుటకు సంఖ్యాకాండము పద్నాలుగవ అధ్యాయములో సిద్ధముగా ఉన్నారు. కాని ఆ వాగ్దాన భూమిలో రాక్షసుల వంటివారున్నారని ఆ దేశమును వేగు చూచుటకు పంపబడిన వారిలో పదిమంది భయాందోళనలతో తిరిగి ఇశ్రాయేలు జనాంగము వద్దకు వచ్చారు. అయితే కాలేబు యెహోషువ మాత్రం విశ్వాసముతో దేవుడు మన పక్షమున ఉన్నాడు కనుక ఆ దేశమును సంపాదించుకొన గలమని చెప్పారు. వారిద్దరు దేవుడు వారి యెడల చేసిన ఆశ్చర్యకార్యములను గురించి ధ్యానిస్తూ ఇంతదూరము ఎలా నడిపించారో చెబుతున్నారు. ఆ దేశమును దేవుడు వారికి ఇచ్చియున్నారని చెప్పియున్నాడని నమ్మారు.

ఆత్మలను నీవు చూడలేవు అయినప్పటికి అవి యధార్థ ములు. దేవుడు ఆత్మయై యున్నాడు. ఆయన చేసిన వాగ్దాన ములను విశ్వాసము ద్వారా మనం పొందవలసి యున్నది. ఈ ప్రజలు దేవుడు ఐగుప్తులో వారియెడల జరిగించిన పది గొప్ప సూచక క్రియలను చూచారు. వాటి ద్వారా నాటి ప్రపంచములో గొప్ప జాతిగా ఘనతకెక్కారు. అంతేకాక మరి పది అద్భుత క్రియలను అరణ్యములో వారి ప్రయాణములో చూచారు. ఎర్రసముద్రము దాటుట అనేది ప్రపంచములో ఏ మానవుడయినా తన అనుభవములోనికి ఆహ్వానించే గొప్ప అద్భుతము అయినను ఆ దేశములోని ఉన్నత దేహులను గురించిన పదిమంది వేగులవారి సమాచారమును విని ప్రజలు ఏమి చేశారో బైబిలు గ్రంధంలో ఇలా వ్రాయబడింది.

సంఖ్యా కాండము 14:22-24,30.

**22 - నేను ఐగుప్తులోను అరణ్యములోను చేసిన సూచకక్రియలను నా మహిమను చూచిన ఈ మనుష్యు లందరు ఈ పదిమారులు నా మాట వినక నన్ను పరిశోధించిరి.**

**23-కాగా వారి పితరులకు ప్రమాణ పూర్వకముగా నేనిచ్చిన దేశమును వారు చూడనే చూడరు. నన్ను అలక్ష్యము చేసిన వారిలో ఎవరును దానిని చూడరు.**

**24-నా సేవకుడైన కాలేబు మంచి మనస్సు కలిగి పూర్ణ మనస్సుతో నన్ను అనుసరించిన హేతువు చేత అతడు పోయిన దేశములో అతని ప్రవేశపెట్టెదను.**

**30- యెఫున్నె కుమారుడైన కాలేబును నూను కుమారుడైన యెహోషువయు తప్ప మిమ్మును నివశింప జేయుదునని నేను ప్రమాణము చేసిన దేశమందు మీలో ఎవరును ప్రవేశింపరు. ఇది నిశ్చయము.**

చెడ్డ సమాచారము తెచ్చిన ఆ పదిమంది వేగులు - ఆ దేశప్రజలు ప్రక్కన మేము మిడుతలవలె ఉంటిమి అన్నారు. అందువలన వారు ఆ దేశమును స్వాధీనపరచుకొనలేమని నమ్మారు. అయితే కాలేబు యెహోషువ మాత్రం దేవుడు మన పక్షమున ఉన్నాడు. కనుక ప్రత్యర్థుల దేశస్థితి ఎందునా అడ్డం కాదన్నారు.

విశ్వాసముతో కూడిన ఆత్మ గల ఆ ఇద్దరి యొక్క నివేదిక ఇలా ఉన్నది.

సంఖ్యాకాండము 13:30

**30- కాలేబు మోషే యెదుట మనుష్యులను నిమ్మళపరచి - మనము నిశ్చయముగా వెళ్ళుదము దాని స్వాధీనపరచు కొందము. దాని జయించుటకు మన శక్తి చాలును అనెను.**

మిగిలిన పదిమంది వేగులకంటే కాలేబు యెహోషువ ఓ ప్రత్యేకమైన ఆత్మ కలిగియుండుట మీరు చూస్తున్నారా? దేవుని వాగ్దాన దేశములో ప్రవేశించి ఆయన దీవెనలను అనుభవించుటకు బదులుగా అక్కడ మనము మరణిస్తామని ఇశ్రాయేలీయులు పదిమంది గూఢాచారులు తెచ్చిన చెడ్డవార్తనే నమ్మారు. దేవుడు మనకు తోడైయున్నందున ఆ దేశమును మనము స్వాధీనపరచుకుంటాము అని విశ్వాస ఆత్మ కలిగిన ఆ ఇద్దరు ఇచ్చిన సాక్ష్యమును ప్రజలు నమ్మలేదు.

ఆ దేశములో ఉన్న ఉన్నత దేహులైన శత్రువుల విషయంలో ఏమి చెయ్యాలోదేవునికి తెలుసును అనే విషయం ఆలోచించకుండా వారు భయమునకు బానిసలైనారు. వీరి తరువాత తరం నలభై సంవత్సరముల తర్వాత ఆ దేశములో ప్రవేశించినపుడు దేవుడు తన మానవాతీత శక్తులతో వారిని నిమ్మళించాడు. మనల్ని ఎలాగు కాపాడుతూ విడుదల కలుగ జేయవలెనో దేవునికి తెలియును. **(ఇంకావుంది)**

స్త్రీల విభాగము

# గుణవతి



శ్రీమతి కె. రేచల్ జోసఫ్,
హన్నా ఉమెన్స్ ప్రెసిడెంట్

వాక్యంలో సుగుణాలు కలిగిన వనితలు ఎంతోమంది వున్నారు. వారి సుగుణాలు నేర్చుకొని మన జీవితాల్లో వాటిని అనుసరించవలసిన అవసరం ఎంతో వుంది. అందుకే "గుణవతి"లో ఎంత మంచి సుగుణాలు ఉన్నాయో తెలుసుకోవడం చాలా ప్రాముఖ్యం.

అసలు 'గుణవతి' అనే స్త్రీ వాక్యంలో ఎక్కడా లేదు. కాని ఆమె సుగుణాలు మాత్రం వున్నాయి. అవసరమైనవీ, అనుసరించవలసినవీ సుగుణాలే గనుక గుణవతిని గూర్చి తప్పక తెలుసుకోవాలి.

"గుణవతియైన భార్య దొరుకుట అరుదు. అట్టిది ముత్యము కంటె అమూల్యమైనది" సామెత 31:10. సామెతలు 31వ అధ్యాయంలో గుణవతికి ఉండవలిసిన లక్షణాలు చక్కగా వివరించబడ్డాయి.

"గుణవతి ఎంతో యదార్ధమైనది! సత్యమైనది!! పవిత్రమైనది ఆమె భర్తకు ఆమెపై ఎంతో నమ్మకం. ఆమె అతనికి ఎప్పుడూ మేలు చేస్తుందే గాని కీడు ఎప్పుడూ తలపెట్టదు. అతడు చేసే పనులన్ని అతనికి లాభం చేకూర్చేవిగా ఉండడానికి ఎప్పుడూ ఉంటాయి (సామె 31:12,13) "చాలా మంది కుమార్తెలు పతివ్రతా ధర్మము ననుసరించారు గాని వారందరిని నీవు మించిన దానవు" అని ఆమె భర్త ఆమెను పొగుడుతాడు (29) యదార్ధమైన ప్రవర్తన కలిగి నీతి ననుసరించుచూ హృదయపూర్వకంగా నిజం పలుకువాడే కదా యెహోవా గుడారములో అతిథిగా ఉండతగినవాడూ, పరిశుద్ధ పట్టణంలో నివసింపతగిన వా డూ (కీర్తనలు 15:2,3) భర్తలను మోసం చేస్తూ యదార్ధ ప్రవర్తన లేని స్త్రీలు నేర్చుకోవలసిన గుణం ఇది!

"గుణవతి" చాలా కష్టపడి పనిచేస్తుంది. చురుకు గల స్త్రీ ఆమె. చీకటితోనే లేచి తన ఇంటి వారికొరకు పని చేస్తుంది. తన కుటుంబం కొరకు మాత్రమే గాక పనివారికి కూడా భోజనం సిద్ధపరుస్తుంది. తను జాగ్రత్తగా కూడ బెట్టి వ్యాపారం కూడా చేస్తుంది. నడుము కట్టుకొని తన చేతులతో బలంగా పనిచేస్తుంది. రాత్రి వేళ కూడా దీపం ఆర్పకుండ పనిచేస్తూనే ఉంటుంది. వ్యాపారంలో లాభం ఎలా వస్తుందో స్వానుభావంతోనే తెలుసుకో గలుగుతుంది (15-19). చురుకుగా నుండుట గొప్ప భాగ్యము (సామె 10:12). సోమరీ, చీమల యొద్దకు వెళ్ళుము వాటి నడతలు కనిపెట్టి జ్ఞానము తెచ్చుకొనుము (సామె 6:6)

"గుణవతి" చాలా దయ కలిగినది. ప్రేమ కలిగింది కూడ! తను కష్టపడి సంపాదించి జాగ్రత్త చేసినదంతా తానే అనుభవించాలనుకోదు. దీనులకు, దరిద్రులకు తన చేతులు చాపి పంచిపెడుతుంది. (20వ) వారి అవసరాల్లో ఆదుకుంటుంది. బీదలను కటాక్షించువాడు ధన్యుడు (సామె 14:21). బీదలను కనికరించువాడు ఆయనను ఘనపరచు వాడు (సామె 14:31)

"గుణవతి" తన కుటుంబ శ్రేయస్సు కొరకే ప్రయాస పడుతుంది. తన ఇంటి వారందరు సన్నని నారబట్టలు, రక్త వర్ణవస్త్రాలు ధరించుకోడానికి సిద్ధం చేస్తుంది. తన ఇంటి వారికి చలి తగులుతుందని భయపడదు నిద్రించడానికి మంచి పరుపులు సిద్ధం చేస్తుంది (21,22వ) ఆమె భర్త దేశపు పెద్దలతో కూడా కూర్చుండేంత పేరుగొన్న వాడై యుంటాడు. తన కుటుంబాన్ని గొప్ప ఘనత కలిగిన దానిగా నిలబెట్టుకో గలుగుతుంది. ఘనతకు ముందు

వినయముండును (15:33). గుణవతి తాను నోరు తెరిచి జ్ఞానయుక్తంగా మాట్లాడుతుంది. ఆమె కృపగల ఉపదేశాన్ని ఇతరులకు బోధిస్తుంది. (26వ) కొందరు నోరు తెరిచి ముసలమ్మ ముచ్చటలు (1తిమోతి 4:7) ఇతరుల పై చాడీలు, చెడ్డమాటలు పలుకుతారు. ప్రభువా, నా నోరు నీ స్తుతిని ప్రచురపరచునట్లు నా పెదవులను తెరువుము (కీర్త 51:15).

"గుణవతి" తన ఇంటివారి నడతలను జాగ్రత్తగా కనిపెట్టి వారిని సరిదిద్దుకుంటుంది. (27వ) తన కుమారులు సత్ప్రవర్తన కలిగి దేవునికి మహిమకరంగా ఉండడం ఆమెకు ముఖ్యం. అందుకే వారి నడత కనిపెట్టి వారిని చక్కజేస్తుంది. కాబట్టి సత్ప్రవర్తన కలిగిన ఆమె కుమారులు ఆమెను ధన్యురాలని అంటారు. తమ సత్ప్రవర్తనను కనిపెట్టి యుండుట కేవలం వివేకుల జ్ఞానమునకు లక్షణము (సామె 14:8)


"గుణవతి" దేవుని యందు భయభక్తులు కలిగిన స్త్రీ గనుకనే ఇన్ని గొప్ప గుణాలు కలిగివుంది. ఇలాంటి గొప్ప గుణాలు అలవర్చుకొని "గుణవతి"గా ఉండాలంటే దేవునియందు భయభక్తులే ముఖ్యకారణం. అందం మోసకరం, సౌందర్యమూ వ్యర్థమే. యెహోవా యందు భయభక్తుల కలిగిన స్త్రీ కొనియాడబడుతుంది. చేసిన పనినిబట్టే అలాంటి ప్రతిఫలం దొరుకుతుంది. గవునుల యొద్ద ఆమె పనులే ఆమెను కొనియాడును (30వ)

గుణవతులుగా, అమూల్యమైన ముత్యములుగా ఉండాలంటే దేవునియందు భయభక్తులు కలిగి వుండడమే ప్రాముఖ్యం! కాని మనలో చాలామంది అందానికి, ధనానికి, హోదాలకు, గొప్పతనాలకు ప్రాముఖ్యత నిచ్చి మంచిపేరు పోగొట్టుకుంటున్నారు. అందుకే "గుణవతియైన భార్య దొరకడం అరుదై" పోయింది. ముత్యములకంటె అమూల్యమైన గుణవతులుగ ఉండడానికి దేవునియందు భయభక్తులతో వాక్యంలోని వనితల వలె ముందుకు సాగిపోవడం అవసరం.

# క్రైస్తవ నిరీక్షణ

నిలువరమైన పట్టణము మాకిక్కడ లేదు
మా నిత్య పౌరసత్వం రమ్యమైన పరలోకం
మేమీ భువిలో యాత్రికులం
కొంతకాలమే మా ప్రయాణం
మా బ్రతుకు దినములన్నియూ
మా తండ్రి నుండి పొందిన కృపాక్షేమములే
ఈ ప్రయాణంలో మాకెన్నో పోరాటాలు
మరెన్నో ఆటంకాలు
వాటన్నిటిని అధిగమించడానికి
నా తండ్రి పరిశుద్ధాత్మ రూపంలో
మాకెప్పుడూ తోడుగా ఉంటారు
గర్జించు సింహంవంటి శత్రువు
మమ్ములను శోధించినా
క్షణమాత్రముండు శ్రమలు బాధించినా
లోకంలో ఉన్నవాటి కంటే గొప్పవాడైన సర్వోన్నతుడు
మమ్మల్ని బలపరుస్తూ ఆదరిస్తారు
అపాయంలో ఉన్నా ఉపాయం లేని వారము కాము
అంధకార సంబంధులతో పోరాడు క్రీస్తు సైనికులము
ఈ యాత్రా జీవితం ముగిసినప్పుడు
మా ముందున్న పరుగు పందెమును ముగించినప్పుడు
మా తండ్రిని ఉన్నపాటున చేరుకుంటాము
అక్కడ మా తండ్రి పన్నెండు గుమ్మముల పట్టణమందు
మాకోసం జీవకిరీటాన్ని, బంగారిల్లుని
సిద్ధం చేసి ఉంచుతారు
తన సింహాసనం మీద కూర్చుండబెట్టి
మా ప్రతి బాష్పబిందువుని తుడుస్తారు
స్పటిక నదీ తీరాన యుగయుగములు
తనతో కలసి రాజ్యపాలన చేయిస్తారు

- సి. షెఫేలా, దొనకొండ



# ఏడు సంఘాలు

బ్రదర్ కె.సామ్రాట్

## లవొదికయ సంఘము

**(నులివెచ్చని సంఘము. ప్రకటన 3:14-22)**

కన్నులుండి చూడలేనివారు సంఘాలలో వున్నారని వాక్యం ఘోషిస్తుంది. అయితే గ్రుడ్డివారైయుండి అంధకారంతో అలమటించక అగ్నిపరీక్షలకు నిలచి అగాధాన్ని అధి గమించి దేవుణ్ణి మహిమపరిచారు కొందరు. కారణం వారు కేవలం కాటుక సంపాదించుకున్నవారు.

ఫాన్నిక్రాస్బి ఆరువారాల పసికూనగ వున్నప్పుడే శాశ్వతంగా అంధురాలైంది. పొరబాటున డాక్టరు కళ్ళ మందుకు బదులుగా ఏసిడ్ ఆమె కళ్ళలో పోశాడు. బాహ్యంగా అంధురాలైనప్పటికి ప్రభువుకు తన్ను అర్పించు కొని 8,000 పాటలు రాసింది. దుఃఖపూరిత హృదయాలకు ఆమె పాటలు ఖచ్చితమైన జవాబులు ఎంతో ఆదరణ కలిగించాయి. ఆ పాటలు ఈనాడు ఎన్నో భాషల్లోకి తర్జుమా చేయబడ్డాయి. కారణం, కేవలం ఆమె పరిశుద్ధాత్మ కాటుక కలిగియుండటమే. ఆయనిచ్చే కంటి కాటుక మనం కనుక్కుంటే పరిస్థితులకు మించి దేవుడు మనల్ని బలవంతు లుగా చేస్తాడు. మనుష్యులైతే, బలవంతులతో, నేర్పరులతో, కష్టపడి పనిచేసే వాళ్ళతో సంఘాభివృద్ధి చేయాలని కాంక్షి స్తారు. కానీ దేవుడు కాటుక కొనుక్కునే, విఫలులతో, బలహీ నులతో తన పని కొనసాగిస్తాడు. నేడే కాటుక కొనుక్కో. సంఘంలో నీవు ఆశీర్వాదంగా వుంటావు. లోతైన క్రైస్తవ అనుభవం లోకానికి చూపించగలవు.

మూడవదిగా, దిసమొల సిగ్గు కనబడకుండునట్లు తెల్లని వస్త్రాలు కొనుక్కోవాలి. లవొదికయ సంఘంలో గొర్రెపిల్ల రక్తములో విమోచన పొందిన వారు చాలా తక్కువ. యేసు రక్తములో కడుగబడిన నీతిగల వస్త్రాలు లేవు (ప్రకటన 7:14). ఇప్పుడు వాటిని కొనాలి. కొంటేనే వారు ప్రభువుతో నడువగలరు లేకుండా ఆయన్ని వెంబడించడం నీతి వస్త్రం లేకుండా ఉండుటకు దిగంబర సంఘమిది. నేడు అనేకులు దిగంబరులుగానే యున్నారు. సాతాను వారి బట్టలను దోచుకున్నాడు (లూకా 10:30). సాతానుతో పోరాటం బహుచిత్రం, గొర్రెపిల్ల రక్తంలో కడుగబడిన వస్త్రం ధరించు కొని పోరాటం చేస్తే మనమే జయిస్తాం. లేకపోతే సాతానే జయిస్తాడు. "ఆ దయ్యము వారిని ఇద్దరిని లొంగదీసి గెలిచెను. అందుచేత వారు దిగంబరులై గాయము తగిలి ఆ యింట నుండి పారిపోయింది" (అపొ.కార్య.19:16). గనుక మనం జాగ్రత్తగా వుండి యుద్ధం చేయకపోతే సాతాను చేతిలో దిగంబరులం కాక తప్పదు. వస్త్రాలు లేకపోవడం ఎంత సిగ్గుచేటు. అందుచేత ప్రభువు యిచ్చే తెల్లని వస్త్రాలు కొరకు ఆశతో ఎదురు చూడాలి. వాటిని వెంటనే కొనాలి. "మనము దిగంబరులము కాక వస్త్రము ధరించుకొనిన వారముగా కనబడుదుము" (2కొరింథీ. 5:2). ప్రభువైన యేసు ఈ మూడు వస్తువులను అమ్ముతాడా? నిత్యజీవమనే కృపావరం ఉచితం."రండి, రూకలు లేక పోయినను ఏమియు నియ్యకయే ద్రాక్షారసమును పాలను కొనుడి" (యెషయా 55:1). మన సమయాన్ని రోజులు, నెలలు, సంవత్సరాలు ప్రభువు సేవలో ఉపయోగించుట ద్వారా, ఈ ఆశీర్వాదాల్ని కొనగలం. యేసు కొనుమని బుద్ధి చెప్పుచున్నాను" అంటున్నాడు. అవసరమైన వాటిని విస్మరించి, అనవసరమైన వాటిని కొంటున్న ప్రజలకు బుద్ధి చెప్పవద్దా? అత్యవసరమైన వీటిని నిరుత్సాహపరచ సాతాను గట్టి ప్రయత్నం చేస్తున్నాడు. యేసు బుద్ధి చెప్పేవాడు. బుద్ధినిచే వాడు, సుబుద్ధిగా తీర్చి దిద్దేవాడు. మనము బుద్ధి

వివేకము గల హృదయము గలవారము కావాలని ప్రభువు కోరిక.

"నేను ప్రేమించు వారినందరిని గద్దించి శిక్షించు చున్నాను. గనుక నీవు ఆసక్తిగలిగి మారుమనస్సు పొందుదుము" (19వ). ఎందుకు యింతగా నొక్కి చెబుతున్నాడు? క్రీస్తు సంఘమును, తన ప్రజలందరిని ప్రేమించుచున్నాడు (ఎఫెసీ. 5:25). ఇది గొప్ప హెచ్చరిక, పై మూడు వస్తువులు లేకపోతే ప్రభువు శిక్షిస్తాడు. "ఆయన పరిశుద్ధతలో మనము పాలు పొందవలెనన్న మనం శిక్షించబడాలి" (హెబ్రీ. 12:10). ప్రభువు అధికార పూర్వకంగా మాట్లాడుచున్నాడు. పెద్దలు గద్దిస్తే కోపం రావచ్చు. కాని ప్రభువు గద్దిస్తుంటే ఎందుకు కోపతాపాలు. వాక్కు యొక్క లోతైన గద్దింపుతో మన హృదయాలోచనలు పవిత్రీకరించుకోవడం మేలు. ప్రేమిస్తున్నాడు గనుక గద్దింపు ద్వారా ఒక అవకాశం కలుగుతుంది. గద్దింపును లక్ష్యపెట్టుట మంచిది. "ఎన్నిసార్లు గద్దించినను లోబడని వాడు మరి తిరుగులేకుండా హఠాత్తుగా నాశనమగును" (సామెతలు 29:1). అపహాసకులు గద్దింపుకు లోబడరు. గద్దింపును లక్ష్యపెడితే శిక్ష తప్పుతుంది. గద్దింపును పెడచెవిని పెడితే శిక్ష తప్పదు. దేవుడాశించిన రీతిలో జీవించక ఆయన గద్దింపులను తృణీకరిస్తే, తన తప్పిదాలకు ప్రతిఫలాన్ని అనుభవించాల్సిందే. లవొదికయ సంఘం వారు చూపిన నిర్లక్ష్యానికి, వారిని శిక్షింపనైయున్నాడు. "వారి ప్రవర్తననుబట్టి వారిని శిక్షింతును. వారి క్రియలను బట్టి వారికి ప్రతీకారం చేయుదును". ఆయన నీతి న్యాయాలు శిక్షించాలని చూపుతుంటే, ఆయన ప్రేమ వారిని కరుణించాలని ఒత్తిడి చేస్తుంది. ప్రేమతో గద్దిస్తూ వారికి ఆశను కలిగిస్తూ వారిని విమోచించాలని కోరుతున్నాడు. ఆత్మీయ జీవితంలో దిగజారిని వారిపట్ల తన దయావాత్స ల్యాన్ని చూపుతున్నాడు. గనుక ఆసక్తి కలిగి మారుమనస్సు పొందాలి. నాణానికి రెండువైపులున్నట్లు, ఓ ప్రక్క ప్రేమ, రెండోవైపు అవకాశం ఉన్నాయి. పశ్చాత్తాపంతో పాపాన్ని ఒప్పుకోవాలి. ప్రభువా నీ బిడ్డనైన నాకు నీవిచ్చిన మాటను బట్టి వందనాలు. ఈ మాట ద్వారా నాలో నిరీక్షణను కలిగించావు. నీకు స్తోత్రాలు అంటూ పట్టుదలతో ఆసక్తితో ప్రార్థించాలి. మారుమనస్సు పొందాలి. ప్రియసోదరుడా! సోదరీ! ఆయన వాగ్దానాన్ని జ్ఞాపకం చేసుకుంటూ పాత బ్రతుకు నుండి రోత జీవితాన్నుండి బయట పడటానికి ప్రయత్నించు. నీ హృదయంలో ఆశాకిరణాన్ని చూపించి, నీ నిరీక్షణకు ప్రాణం పోసిన ప్రభువు మారుమనస్సు పొందుటకు సహాయం చేయక మానడు. నీవు పవిత్ర స్థితికి మళ్ళుకుంటావు. ఆయన నీకు చేసిన దాన్నిబట్టి తగిన విధంగా ఆయనకు వందనాలు చెల్లించగలవు. ఈ అవకాశం జారవిడుచుకోవద్దు. ఈ పుస్తకం చదువుతుండగనే పశ్చాత్తాప పడు, ప్రార్థించు. గొప్ప ధైర్యంతో ఈ లోకంలో ఆయన కోసం నిలబడతావు.

## వాగ్దానం:

"ఇదిగో నేను తలుపు నొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపు తీసిన యెడల నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడా అతడును భోజనము చేయుదుము" (20వ). లవొదికయ వారు తలుపులు మూసుకున్నారు. ఇది అన్యుల సంగతి కాదు. మారుమనస్సు పొందిన వారమని చెప్పుకుంటున్న సంఘమే లవొదికయలో అన్ని కమిటీలు, ఆచారకర్మాదులు ఉన్నాయి. లేనిదల్లా ఒకటే. వారిమధ్య ప్రభువైన యేసు క్రీస్తు లేదు. ఆయన బయట నిలువబడి తలుపు తడుచున్నాడు. వీరు విశ్వాసులే అయినను క్రీస్తుకు స్థలంలేదు. గర్వంతో నింపబడి ఉన్నారు. ఆయన వెలుపటనే నిలిచి యున్నాడు. "నాకు తలుపు తీయుమనుచు నా ప్రియుడు వాకిలి తట్టుచున్నాడు" (పరమ 5:2) ఆశీర్వదించడానికి పెండ్లి కుమారునివలె ప్రభువు అనేకసార్లు మన హృదయాలకు వెలుపలే నిలిచి వుంటున్నాడు. ఆహ్వానం లేనిచోటికి ఆయన రాడు. బహుశా మన హృదయాలు అనేక యితర వస్తువులతో పూర్తిగా నిండి దేవుని కుమారునికి స్థలము లేకుండా ఉన్నాయేమో! మనపట్ల ఎంత ప్రేమ! ఈ ఆహ్వానం ఈ యుగంలోని అందరికి చెందింది. మనం ఆయన్ని వెదకవల్సింది పోయి ఆయనే మనల్ని వెదకి వెదకి తట్టుచున్నాడు. హృదయ తలుపును తీయాల్సింది నీవే. ఎంతకాలంగా నీ హృదయపు తలుపును మూసుకొని

కూర్చుంటావు? ప్రభువు సర్వము విని తలుపు తీయవా? నీ తలుపు తీసి ఆయన్ని చేర్చుకుంటే, ఆయన పరలోకపు తలుపును నీకోసం తెరచి వుంచుతాడు.

అంతేకాదు, వారితో ఆయన భోజనం చేస్తాడు. లవొదికయ సంఘపు వాకిట రక్షకుడు నిలిచి వున్న మాదిరిగానే అందరి హృదయాల వాకిట నిలిచి తట్టు చున్నాడు. తెరచి తన్ను ఆహ్వానించే ఎవరితోనైనా తాను సహవాసం చేయ సంసిద్ధమేనని చెబుతున్నాడు. ఈ వాక్యభాగంలోను, తదితర వాక్య భాగాలలోను భోజనము సహవాసానికి ప్రతీక. ఇట్టి ధన్యకరమైన సన్నిహితత్వాన్ని మన ప్రభువు కోరడం ఎంత ధన్యకరం!

వృద్ధాప్య పెన్షన్ తీసుకునే ఇద్దరు వృద్ధురాండ్రు నాకు తెలుసు. ఒకామె నర్సాపురంలో జరిగే సభలకు ఆమెకంటే పేదరాలైన ముసలమ్మగారింటికి వస్తుంది. మామ్మగారు మీరు ఎక్కడ వుంటారు? ఈ నాలుగు రోజులు అని అడిగితే, ఫలానా వృద్ధురాలు వద్ద వుంటాను అంది. ఓ, ఆమె దగ్గర మీరేమి ఉండగలరు? ఆమె దగ్గరేముంది? అని అంటే, ఆమె తన మూటామూల్లూ విప్పి ఇదిగో మా యిద్దరికి నాలుగు రోజులు సరిపోయే పదార్థాలు తీసుకు వెళుతున్నాను. ప్రతినెల పెన్షన్ తీసుకునేటప్పుడు మేం కలుసుకుంటాం. మా యింటికి రండి అని ప్రతిసారి ఈ సోదరి నన్ను ఆహ్వానిస్తుంది.

మన హృదయాన్ని పూర్తిగా తెరచినపుడు మన ప్రభువు చేసేది కూడా అదే. అనంతమైన వ్యక్తిగత మూలాధారాల్ని ఆయన తనతో పాడు తీసుకువస్తాడు. తన మహిమై శ్వర్యంలో ప్రతీ అవసరాన్ని తీరుస్తాడు. ఆయనతో సహవాసం ఎంత అద్భుతం. “నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడా అతడును భోజనము చేయుదుము” అని అంటున్నాడు. మనతో కల్సి భోజనం చేయడానికి ఆతృతతో కోరుచున్న యేసు ప్రేమ వల్ల ఎలా నులివెచ్చగా వుండగలం? తండ్రితోను ఆయన కుమారుడైన యేసుక్రీస్తుతోను మనం సహవాసం కలిగియుండగలం (1యోహాను 1:3-7). లోకసంబంధులైన లవొదికయ వారితో ప్రభువు సహవాసం లేకుండా ఉన్నాడు. అయినా సరే మారుమనస్సు పొందే వారితో కలిసి భోంచేస్తానని వాగ్దానం చేస్తున్నాడు. సోదరుడా, మనస్సు మార్చుకుంటే ప్రభువు నీలోకి రావడమే కాక, నీతో కలిసి సహవాసం చేస్తాడు. జాప్యం చేయకు.

“నేను జయించి నా తండ్రితో కూడా ఆయన సింహాసన మందు కూర్చుండియున్న ప్రకారము జయించువానిని నాతో కూడా నా సింహాసనమందు కూర్చుండ నిచ్చెదను. సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట చెవి గలవాడు వినును గాక! (21,22వ). జయించే వారు ఆయన సింహాసనం మీద కూర్చుంటారు. క్రీస్తు మరణాన్ని శత్రువుని జయించాడు. ప్రస్తుతం ప్రభువుతో తండ్రి సింహాసనం మీద కూర్చుని వున్నాడు. జయించే వారికి అదే వాగ్దానం యిస్తున్నాడు. అబ్బా! దేవుని కుమారుని సింహాసనం మీద కూర్చోవడం ఎంత ధన్యత ఒక్కసారి ఆలోచించండి. లోకంలో ఏ సింహాసనం ఈ సింహాసనంతో సాటికావు. ఆఖరికి సొలొమోను సింహాసనం కూడా సాటికాదు. ఆయనతో శ్రమపడటానికి మనం యిప్పుడు యిష్టపడితే ఆయన మహిమ వారసత్వాన్ని పంచుకుంటాం (రోమా 8:17). సువార్తతో సర్వలోకానికి పోయే ఆధికత్యను ఆయన మనతో పంచుకుంటాడు. “దేవా! నీ సింహాసనం నిరంతరం నిలుచును” (కీర్తనలు 45:6). ఈ లోకంలోని సింహాసనా లన్నీ దేవుని సింహాసనం ముందు దిగదుడుపే. సార్వ భౌమునికి సింహాసనం ఉండాలి కదా! ఈ సింహాసనం అత్యున్నతమైనది. **(సశేషం)**

**ఇంటర్నెట్‌లో ‘పరిశుద్ధత’ మాసపత్రిక కొరకు ఈ క్రింది వెబ్‌సైట్ సందర్శించండి**

Read Our Internet Edition @

**www.holinessmagazine.com**

# బైబిలు కథలు - మోషే

పిల్లలూ బాగున్నారా? ప్రతిరోజూ బైబిలు చదవటం, ప్రార్థన చేసుకోవడం మరిచిపోవడం లేదుగా. ఈ నెలలో మనం మోషే కథ తెలుసుకోబోతున్నాము. మరి మనం కథలోకి వెళ్దామా?

ఇశ్రాయేలీయులు ఐగుప్తుదేశంలోని గోషేను ప్రాంతంలో నివశించేటప్పుడు వారి జనాభా చాలా పెరుగుతుంది. యోసేపు జీవించినంతకాలం వారు చాలా గొప్పగా జీవించారు. అయితే యోసేపు చనిపోయిన చాలాకాలం తర్వాత యోసేపు అంటే తెలియని ఒక రాజు ఐగుప్తు దేశాన్ని పరిపాలిస్తాడు. అప్పుడు ఆ రాజు ఇశ్రాయేలు జనాంగము గురించి ఆలోచించి, తన జనులతో 'ఈ జనాంగము మనకంటె విస్తారముగా, బలముగా ఉన్నారు, వారు ఇంకా విస్తరించకుండా మనము యుక్తిగా జరిగించుదము రండి, లేకపోతే యుద్ధం కలుగునప్పుడు మన శత్రువులతో చేరి మనకు విరోధముగా యుద్ధము చేసి ఈ దేశములో నుండి వెళ్ళిపోతారేమో' అని అంటాడు. అప్పుడు వారు ఇశ్రాయేలు వారిని శ్రమపెట్టుటకు వారి మీద అధికారులను నియమిస్తారు. ఆ అధికారులు ఇశ్రాయేలీయులతో ఫరో కోసం ధాన్యము నిలువ చేయుటకు పీతోము, రామసేసు అను పట్టణములను కట్టిస్తారు. వారు ఇశ్రాయేలీయులతో చేయించిన ప్రతి పని కఠినముగా ఉండెను.




తర్వాత రాజు షిఫ్రా, పూయా అనే ఇద్దరు హెబ్రీ మంత్రసానులను పిలిపించి 'మీరు హెబ్రీ స్త్రీలకు మంత్రసాని పని చేయుచు వారికి మగపిల్లలు పుట్టిన యెడల వారిని చంపుడి, ఆడపిల్ల పుట్టిన యెడల బ్రతక నియ్యండి' అని చెప్తాడు. అయితే ఆ మంత్రసానులు దేవునికి భయపడి ఐగుప్తు రాజు చెప్పినట్లు చేయకుండా మగపిల్లలను బ్రతకనిస్తారు. అప్పుడు రాజు ఆ మంత్రసానులను పిలిపించి 'మీరెందుకు మగపిల్లలను బ్రతకనిచ్చారు?' అని అడిగినప్పుడు వారు 'హెబ్రీ స్త్రీలు ఐగుప్తు స్త్రీలవంటి వారు కాదు. మంత్రసాని వారి వద్దకు వెళ్ళకముందే వారు ప్రసవించి ఉంటారు' అని రాజుతో చెప్తారు. ఆ మంత్రసానులు దేవునికి భయపడినందుకు దేవుడు వాళ్ళకి మేలు చేస్తాడు. అప్పుడు ఫరో 'హెబ్రీయులలో పుట్టిన ప్రతి కుమారుని నదిలో పారవేయండి, ప్రతి కుమార్తెను బ్రతకనియ్యండి' అని తన జనులకు ఆజ్ఞాపిస్తాడు.

లేవీ వంశంలో అమ్రాము అనే ఆయన తన మేనత్త అయిన యోకెబెదును పెళ్ళి చేసుకుంటాడు. ఐగుప్తు రాజు హెబ్రీయుల మగపిల్లలను నదిలో పారవేయండి అనే ఆజ్ఞ ఇవ్వక ముందు వారికి మిర్యాము అనే కుమార్తె, అహరోను అను కుమారుడు పుడతారు. రాజు ఆజ్ఞ తరువాత వారికి ఒక కుమారుడు పుడతాడు. ఆ కుమారుడు చాలా అందంగా ఉండటం చూచి ఆ బిడ్డని మూడు నెలలు దాచిపెడతారు. అయితే ఆ బిడ్డ పెరుగుతున్నప్పుడు ఇంక దాచిపెట్టలేక, ఒక జమ్ముపెట్టె తయారుచేసి దానికి జిగటమన్ను, కీలు పూసి, ఆ పెట్టెలో ఆ బిడ్డను ఉంచి నది ఒడ్డున ఉన్న జమ్ములో ఆ పెట్టెను ఉంచుతారు. వాని అక్కయైన మిర్యాము వానికి ఏం జరుగుతుందో అని దూరం నుండి చూస్తూ ఉంటుంది. అదే సమయానికి ఫరో కుమార్తె స్నానము చేయటానికి ఆ నది దగ్గరకు వస్తుంది. అక్కడ

జమ్ములో ఉన్న పెట్టెను చూచి ఒక పనికత్తెను పంపించి ఆ పెట్టెను తెప్పిస్తుంది. ఆమె ఆ పెట్టెను తెరిచినప్పుడు ఆ పిల్లవాడు ఏడుస్తూ కనిపిస్తాడు. అప్పుడు ఫరో కుమార్తె వానియందు జాలిపడి, వీడు హెబ్రీయుల పిల్లలలో ఒకడు అని చెప్తుంది. అప్పుడు వాని అక్కయైన మిర్యాము ఫరో కుమార్తెతో 'నీ కొరకు ఈ పిల్లవాని పెంచటానికి నేను వెళ్ళి హెబ్రీ స్త్రీలలో ఒక దాదిని పిలుచుకొని రమ్మంటావా' అని అనినప్పుడు ఫరో కుమార్తె వెళ్ళమని చెప్తుంది. అప్పుడు వాని అక్క వెళ్ళి ఆ బిడ్డ తల్లిని పిలుచుకొని వస్తుంది. అప్పుడు ఫరో కుమార్తె ఆ స్త్రీతో 'ఈ బిడ్డను తీసుకొని పోయి నా కొరకు పాలిచ్చి పెంచుము, నేను నీకు జీతము ఇస్తాను' అని చెప్పినప్పుడు ఆమె ఆ బిడ్డను తీసుకొని వెళ్ళి పాలిచ్చి పెంచుతుంది. ఆ బిడ్డ పెద్దవాడైనప్పుడు ఆమె ఆ బిడ్డను తీసుకొని ఫరో కుమార్తె దగ్గరకు వస్తుంది. అతడు ఫరో కుమార్తెకు కుమారుడు అవుతాడు. అప్పుడు ఫరో కుమార్తె ఇతనిని నీటిలో నుండి తీసుకున్నాను అని చెప్పి అతనికి మోషే అని పేరు పెడుతుంది.

ఆ రోజుల్లో మోషే పెద్దవాడైన తరువాత తన జనులైన ఇశ్రాయేలీయుల వద్దకు వెళ్ళి వాళ్ళ కష్టాలన్నీ చూస్తాడు. అక్కడ తన జనులలో ఒక హెబ్రీయుడిని ఒక ఐగుప్తీయుడు కొట్టటం చూస్తాడు. అప్పుడు మోషేకి కోపం వచ్చి ఆ ఐగుప్తీయుడిని చంపి యిసుకలో పూడ్చిపెడతాడు. మరుసటి రోజు మోషే బయట నడచి వెళ్తున్నప్పుడు తన జనులైన ఇద్దరు హెబ్రీయులు కొట్లాడుకోవడం చూచి, వారిలో అన్యాయము చేసిన వాని చూచి 'ఎందుకు నీవు నీ పొరుగు వానిని కొట్టుచున్నావు' అని అడిగినప్పుడు అతడు 'మా మీద నిన్ను అధికారిగా, తీర్పరిగా నియమించినది ఎవరు? నువ్వు ఆ ఐగుప్తీయుడిని చంపినట్లు నన్ను కూడా చంపాలని అనుకుంటున్నావా?' అని అంటాడు. అప్పుడు మోషే తాను ఐగుప్తీయుని చంపిన విషయం అందరికి తెలిసిపోయినది అని భయపడతాడు. ఈ విషయం ఫరోకి తెలిసి మోషేని చంపాలని అనుకుంటాడు. అయితే మోషే ఐగుప్తు దేశము నుండి పారిపోయి మిద్యాను దేశములోనికి వెళ్ళి అక్కడ ఒక బావి దగ్గర కూర్చుంటాడు. మిద్యాను యాజకునికి ఏడుగురు కుమార్తెలు ఉన్నారు. వారు ఆ బావి దగ్గరకు వచ్చి తమ మందలకు నీళ్ళు చేదుకొని తొట్లను నింపు చుండగా వేరే మందలకు చెందిన కాపరులు వచ్చి వారిని అక్కడ నుండి తోలివేసినప్పుడు మోషే వారికి సహాయము చేసి మందకు నీళ్ళు పెడతాడు. వారు తమ యింటికి వచ్చినప్పుడు వారి తండ్రి ఈ రోజు ఇంత త్వరగా ఎలా వచ్చారు అని అడిగినప్పుడు వారు తమ తండ్రితో ఐగుప్తీయుడైన ఒక మనుష్యుడు మందకాపరుల చేతిలో నుండి మమ్మును తప్పించి వడిగా నీళ్ళు చేది మన మందకు నీళ్ళు పెట్టాడు అని చెప్తారు. అప్పుడు వారి తండ్రి వారితో అతను ఎక్కడ ఉన్నాడు? ఆ మనుష్యుని ఎందుకు వదిలిపెట్టి వచ్చారు? వెళ్ళి అతనిని భోజనమునకు పిలుచుకొని రండని అని చెప్పినప్పుడు వారు వెళ్ళి మోషేని పిలుచుకొని వస్తారు. మోషే వారితో కలిసి నివసించుటకు ఇష్టపడతాడు. అప్పుడు వారి తండ్రి తన కుమార్తెయైన సిప్పోరాను మోషేకు ఇచ్చి పెళ్ళి చేస్తాడు. ఆమె ఒక కుమారుని కనినప్పుడు మోషే 'నేను అన్యదేశములో పరదేశినై యున్నాననుకొని అతనికి గెర్షోము అని పేరు పెడతాడు.

ఆ తర్వాత కొన్ని రోజుల తర్వాత ఐగుప్తురాజు చనిపోతాడు. ఇశ్రాయేలీయులు తాము చేస్తున్న వెట్టి పనులను బట్టి నిట్టూర్పులు విడుస్తూ మొరపెట్టుచుండగా, తన వెట్టి పనులనుబట్టి వారు పెట్టిన మొర దేవుని యొద్దకు చేరెను. అప్పుడు దేవుడు వారి మూలుగును విని తాను అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులతో తాను చేసిన నిబంధనను జ్ఞాపకము చేసికొని వారియందు లక్ష్య ముంచుతాడు. మిగతా కథ వచ్చే నెలలో తెలుసుకుందాము.


## చందాదారులకు
## జన్మదిన ప్రకటనలు ఉచితం

మీ లేదా మీ కుటుంబ సభ్యుల యొక్క 5వ తేదీ తర్వాత తేదీలలోని సందర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే ఫుల్ ఫోటోని **Whatsapp** ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్ట్‌లో పంపకూడదు.

సాక్ష్యము

# ఆచార్య ఆరార్కే మూర్తి

ముప్ఫై యేండ్లుగా బైబిలు సందేశాన్ని రేడియోలో బోధిస్తూ, వ్రాస్తూ గ్రామీణ వీధుల్లో నడుస్తున్న ప్రత్యక్ష వ్యాఖ్యానమే ఆరార్కే "వాకింగ్ కామెంటరీ". వీరి సేవా విజయ రహస్యం–వీరి నమ్రత, విధేయత, దర్శనం, కార్యదీక్ష, నిరాడంబర జీవితం. ప్రతి తరంలో దేవుడు ఒకరిద్దరు సేవకుల్ని లేపుతాడు. దావీదు తన తరానికి సరిగ్గా సరి పోయాడు. ఇశ్రాయేలు జాతికి ఎనలేని సేవ చేసిన ఆదర్శ పాలకుడు.

మార్టిన్ లూథర్, జాన్ వెస్లీ, బిల్లీగ్రేం. మనమధ్యలో ఆరార్కే. తెలుగు వారికి మీ కానుక ఏమిటి? అని అడగ్గానే 'లివింగ్ బైబిలు' అని ఠక్కున జవాబిచ్చారు. సామాన్యులంటే మూర్తిగారికి ఎంత ప్రేమ! అందుకే అహర్నిశలు కృషిచేసి అందరికీ అర్థమయ్యే భాషలో బైబిలును కొత్త ధోరణిలో, ఈనాటి స్టయిల్‌లో అనువాదం చేశారు. కెన్నెత్ టేలర్ గారే వీరికి ప్రేరణ! ఫలభరిత జీవితం పొలులాంటిది. ఏ మహా వృక్షమైనా ఆరంభంలో అంకురమే. దశలవారీగా నిర్దిష్ట పరిధిలో ఎదగడం దాని ప్రకృతి. ఈ చిన్న సాక్ష్యం ఆరార్కేగారి జీవితంలోని వివిధ మలుపులన్నీ ఒక అరగంటలో చలనచిత్రంగా ప్రదర్శిస్తుంది. చూడండి. మీ జీవితాన్ని మలుచుకోండి.

దైవజనులు ఆరార్కే మూర్తిగారు భారతదేశపు సంఘానికి దేవుడు ప్రసాదించిన అమూల్య కానుక. నిష్ఠగల బ్రహ్మణ కుటుంబంలో నుంచి వారు క్రీస్తుప్రభువును రక్షకునిగా అంగీకరించి, తమ సాక్ష్యం ద్వారా అనేకులను ప్రభువు వైపుకు ఆకర్షించగలిగారు. ప్రేమపూరిత కంఠంతో ప్రేమ మూర్తి యేసుప్రభువును పండిత పామరులకు అర్థమయ్యేలా ప్రకటిస్తూ వుంటే దేవుడు వీరిని రేడియో పరిచర్య కోసమే పుట్టించాడేమో అనిపిస్తుంది. 'స్పందన' మాసపత్రిక ద్వార దాదాపు 10 వేల కుటుంబాలు ఆశీర్వాదాలు పొందు తున్నారు. పత్రిక స్థాపనలో దేవుడు వారికనుగ్రహించిన దర్శనాన్నిబట్టి దేవునికి స్తోత్రం.

"నాదు యజ్ఞోపవీతమే నీదు సిలువ" అంటూ గత జీవిత సంబంధమై ఆచారాలను సిలువకు అన్వయించటం ఒక్క ఆరార్కేగారికే చేతనవుతుందంటే ఇందులో అతిశ యోక్తి వుండదనుకుంటాను. యేసుప్రభువు ఏదో జాతికి మాత్రమే దేవుడని అపోహ పడేవారికి ఆచార్య ఆరార్కేగారి సాక్ష్యం గొప్ప కనువిప్పు కాగలదు.

మా ఊరు గోవిందపురం. గుంటూరు జిల్లా, నర్సారావు పేట తాలూకా. చిలకూరిపేట రోడ్డు ప్రక్కగా వున్న కుగ్రామం. నేను పుట్టి పెరిగింది సాంప్రదాయిక నిష్ఠాగరిష్ఠ మైన శ్రోత్రియ బ్రాహ్మణ కుటుంబంలో. మా నాన్నగారి పేరు రంగనాయక శర్మ. అమ్మగారు కామేశ్వరమ్మ. అయిదు గురం అన్నదమ్ములం. అందరిలో నేను కడగొట్టు వాణ్ణి. నా పూర్తిపేరు రాధాకృష్ణమూర్తి. హరితస గోత్రం. పూర్వీకుల వైశ్వదేవం, అగ్నిహోత్ర పూజ చేసేవారు. ఆర్వేలనియోగి శాఖ. ఇలవేల్పులు వీరభద్రుడు, భద్రకాళి. వెంకట సుబ్బా రావు, సత్యనారాయణ, విశ్వనాథం, కళ్యాణ రామ్మూర్తి. వీరు నా అన్నలు. చిన్నప్పుడే తండ్రిని కోల్పోయాను. చితికి పోయిన మధ్యతరగతి కుటుంబం. అక్కయ్య లిద్దరు. లక్ష్మీదేవమ్మ, శకుంతల . మానాన్నగారికి కోటప్పకొండ ధర్మకర్తత్వం వుండేది. కవుల కుటుంబం. రాయసం వారు పూర్వం రాజుల ఆస్థానాలలో లేఖికులు, కవులు. పెళ్ళిళ్ళకు, పండగ పబ్బాలకు వీరభద్రుడి పళ్ళెం పెడతారు. ప్రతి కుటుంబంలో జ్యేష్ఠుడికి వీరభద్రుడని, జ్యేష్ఠురాలైతే భద్రమ్మ అని పేరు పెట్టటం ఆనవాయితీ. మా నాన్నగారి ద్వితీయ కళత్రానికి పుట్టాము మేము. ప్రథమభార్యకు వీరేశ్వర శర్మ, మహాలక్ష్మమ్మ, దుర్గ అని ముగ్గురు సంతానం.

మా వంశంలోనే కర్ణీకం వుంది. కొత్తగా గ్రామ కరణాలకు సర్వే నేర్పించటానికి తహసీల్దార్లు తరగతులు పెట్టినప్పుడు సర్వేదండకమని మా పెదనాన్న గారు వ్యంగ్య

రచన చేశారు. మా నాన్నగారు అంతగా కవిత్వం రాయ లేదు గాని సంస్కృతాంధ్రాలలో పాండిత్యం గడించారు. కోర్టు వ్యవహారాలలో మద్రాసు వరకూ వెడుతూ వుండేవారు. తమిళంలో కూడా పరిచయం వుంది. నా బాల్యం అంతా గోవిందపురంలోనే గడిచింది. మత వాతావరణం. కదిలితే మెదిలితే పూజా, పునస్కారాలు. జనార్ధనుడు, అంజనేయుడు, శివుడు, వీరభద్రుడు, గ్రామ దేవుళ్ళు. చాళుక్యుల కాలంలో నిర్మించిన వీరభద్ర దేవాలయం, నా బాల్యంలో అది శిధిలావస్థలో వుంది. మా నాన్నగారికి అయిదుగురు సోదరులు. పెద్దవాడు "కరణికోద్యోగ సంకలిత సత్పధవర్తి భద్రాత్మకుడు వీర భద్ర మంత్రి" అలాగే నాలుగో పెదనాన్న "శంకరాచార్య కృతభాష్యజాల వేది రమ్య సద్గుణి వేంకటరమణ సచివుడు". మా నాన్నగారేమో "అమర రంగనాయక బుధుండు" ఈ విధంగా కవిత్వంలో తమను తాము పరిచయం చేసుకున్నారు.

మా అమ్మగారికి చదువను, రాయను రాదుకాని, నాన్నగారి ద్వారా శ్రుతపాండిత్యం అలవడింది. ఆమె ఆచారం, మడి, దేవతార్చన జపతాపాలు ఏకాదశి ఉపవాసాలు, ప్రతి యేటా పెట్టే అబ్దికాలు, తద్దినాలు వీటితో సతమతమైపోతూ వుండేది. మా నాన్నగారు ఆకస్మికంగా చనిపోవటంతో మాకుటుంబం ఆర్థికంగా ఎన్నో కష్టాలు ఎదుర్కోవలసి వచ్చింది. మా నాన్నగారు సంస్కృత పండితుడు. ధ్యానశ్లోకాలు, భగవద్గీత భాష్యాలు వల్లిస్తూ వుండేవారు. మా అమ్మగారికి చదవటం, రాయటం రాదు. సంతకం మాత్రం ఎలాగో చేసేది. అయినా వినికిడి చేత ఎన్నెన్నో వేదాంతరహస్యాలు ఆమెకు తెలుసు. అతి కష్టం మీద నర్సరావుపేటలో హైస్కూలు చదువు ముగించి గంటూరు ఆంధ్రక్రైస్తవ కళాశాలలో పై చదువుకు వెళ్ళాను. ఆరోగ్యం బావుండక రెండు సంవత్సరాలు చదువుకు అంతరాయం కలిగింది. నాకు చిన్నప్పటి నుంచి ఇంగ్లీషు, తెలుగు భాషలలో అభిరుచి ఎక్కువ. తెలుగులో కవిత్వం రాసేవాణ్ణి. ఏవేవో పద్యాలు, పాటలు రాసి తోటి విద్యార్థులకు వినిపించేవాడిని. చిన్నతరహా అష్టావధానాలు కూడా చేశాను. సుళువుగా పద్యాలు చెప్పటం అభ్యసించాను. తరగతిలో ఉత్తమ విద్యార్థినని పేరుంది. కాని పరోక్షంగా అల్లరి చేసేవాడిని. రాజకీయాలలో కూడా తలదూర్చి క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో తోటి స్నేహితులతో కలిసి వాల్ పోస్టర్లు అంటించడం మొదలైన పనులు చేశాను.

చిన్నప్పటి నుంచి క్రైస్తవులన్నా, బైబిళ్ళన్నా చాలా తేలిక అభిప్రాయం వుండేది. క్రైస్తవ్యం వీదేశీ మతం. మతంలేని నిమ్నకులాలకు ఇదొకటి దొరికింది! అయినా ఈ క్రైస్తవ్యం హాస్యాస్పదమైన మతమని హేళన చేసేవాడిని.

గ్రామ బోధకులకు అడ్డదిడ్డ ప్రశ్నలు వేసి సతాయించే వాడిని. చిన్నప్పటి నుంచి క్రైస్తవులు ఊరి బయట వుండే వారనీ, వారు తప్ప యీ క్రైస్తవాన్ని ఎవరూ చేపట్టరనీ వ్యాఖ్యానించేవాడిని. మత గ్రంధాలు ఎన్నో వున్నాయి. అయితే వాటిలో బైబిలు చౌకబారు గ్రంధం. అది చదవాల్సిన అవసరమే లేదనుకున్నాను. ఇలాంటి మనోభావాలతో నేను పెరిగాను. అవిశ్వాసులైన వారి మనోనేత్రాలకు సాతాను గుడ్డితనం కలిగిస్తాడంటే యిదే.

చిన్నప్పటి నుంచి అతిదేవతా భక్తిలో పెరిగాను. శంకరా చార్యుని స్తోత్ర శ్లోకాలు నాకు కంఠతావచ్చు. నాబాల్య స్నేహితుడు నాగేశంతో కలిసి చిన్నప్పుడు ఆడుకొనేవాడిని. తపస్సు చేయటం, దేవుడు సాక్షాత్కరించటం యిలాంటి ఆటలు మాకిష్టం. రావణుడి శివస్తోత్రం ఏకబిగిని వల్లించేవాడిని. మమ్ముల్ని చూచి మా అమ్మగారు ఆశ్చర్య పొయ్యేది. గోవిందపురంలో మాయింటికి ఎదురగా ఓ నంబికుటుంబం వుండేది. ఎక్కువగా వాళ్ల యింట్లో వుండేవాడిని. చదువు అంతగా కష్టపడకుండా సునాయాసంగా నాకు వచ్చింది. అయినా చదువు మీద శ్రద్ధ లేదు. కొన్నాళ్ళకు రెవిన్యూ డిపార్టుమెంటులో ఉద్యోగం చేశాను. అది వదిలేశాను. ఎక్కడా నిలకడలేదు. మానసికంగా అసంతృప్తి. ఆత్మశాంతి లేదు. శివానంద సరస్వతి రచించిన వేదాంత గ్రంధాలు ఎన్నెన్నో చదివాను.

నేను నరసరావుపేట హైస్కూల్లో చదువుకుంటున్నప్పుడు నతనియేలు అనే క్రైస్తవుల అబ్బాయితో స్నేహమైంది. అతడికి

కవిత్వం పిచ్చి ఎక్కువ. యేసుప్రభువు చెప్పిన ఉపమానాలూ, ఆయన ప్రబోధాలను పద్యాల్లో రాసి తెచ్చేవాడు. నేను సరిచేసి పెట్టేవాడిని. నాకు నతనయేలు మంచి స్నేహితుడు. కాని అతడి మతం– నాకు అసహ్యం! అయినా అతడి ఎదుట నేనేమీ విమర్శించేవాడిని కాదు. సరే, నేను ఇంటర్మీడియెట్ చదువుతూ మానేసి, ఆరోగ్య కారణాన్ని బట్టి కాకినాడలో మా అన్నయ్య దగ్గరకు వెళ్ళాను. ఆయన ఫారెస్టు డిపార్టుమెంటులో ఉద్యోగం చేసేవాడు. మాపెద్దక్కయ్య బాల్య వితంతువు. మా అన్నయ్య దగ్గరే ఉండేది. నేను అక్కడే ఉంటూ ఉండగా నేనూహించని ఓ సంఘటన జరిగింది. సూత్రాల శేషగిరిరావుగారని ఒకాయన మా యింటికి వచ్చాడు. ఆయన మధ్వ బ్రాహ్మణుడు. విదేశీయులకు తెలుగు భాష నేర్పుతున్నాడు. పాశ్చాత్య మిషనెరీల మధ్య ఆయనకు మంచి పేరుంది. గొప్ప ఉపాధ్యాయుడు.

మాటల సందర్భంలో శేషగిరిరావు నా విషయం ప్రస్తావించాడు. తనకు అసిస్టెంటుగా మిషనరీలకు తెలుగు నేర్పేందుకు నన్ను పెట్టుకుంటానన్నాడు. నేను సరే అన్నాను. మా అన్నయ్య ఒప్పుకున్నాడు. తెల్లదొరలకు తెలుగు నేర్పుతూ కాకినాడ, రామచంద్రపురం, ఊటి, కొడైకెనాల్ ప్రాంతాలన్ని తిరిగాను. వారికి తెలుగు నేర్పటం నాపని. వ్యాకరణం నేర్పాలి తెలుగులో వారితో సంభాషణ చేస్తూ వుండాలి. యోహాను సువార్త నాకివ్వబడిన వాచక పుస్తకం. ఆచిన్న పుస్తకం చదివాను. అంతగా యిష్టం లేకపోయినా, ఉద్యోగం కోసం బలవంతాన చదివాను. మొట్టమొదట అందులో భాష విలక్షణంగా వున్నట్టు తోచింది. ఇంగ్లీషులో యోహాను సువార్త చదివి దాన్ని తెలుగులో సరిపోల్చుకొని అర్థం చేసుకున్నాను. ప్రతి వచనాన్ని చదివి భాషాపరంగా ప్రతిపదమూ విడదీసి వ్యాకరణం నేర్పుతూ ఉంటే దొరలు ఆశ్చర్యపోయారు. ఒక దొర నాతో అన్నాడు. “యువకుడువి, మంచి అనుభవమున్న ఉపాధ్యాయుడిలాగా యోహాను సువార్తలోని పాఠాలు మాకు నేర్పుతున్నావు. అభివృద్ధిలోకి వస్తావు” మరో దొరనన్ను ఏకాంతంగా చిక్కించుకొని “నీవు చదివి చెబుతున్నావే, ఈ యోహాను సువార్తనే గనుక నీవు నమ్మితే, తెలుగుదేశంలో మేటి బోధకుడి అవుతావు! దేవుడు నిన్ను దీవిస్తాడు” అన్నాడు.

కొందరు దొరలునన్ను “సెమినరీకి పంపిస్తాము వెళతావా?” అనడిగారు. నేను నవ్వి “చివరికి నేను బోధకుణ్ణి అయ్యేది” అన్నాను. అయితే దేవుని సంకల్పంలో నేను బోధకుణ్ణే. మరో దొరప్రవచనం చెప్పాడు గూడా. “ఒకనొక రోజున నీవు సువార్తను ప్రకటించే ప్రసంగికుడి వవుతావు.” నిజం– ఆ ప్రవచనమే నెరవేరింది. యోహాను సువార్తను ఎన్నో వందల సార్లు చదివాను. మిషనెరీల చేత చదివించాను. అందులో ఏ అధ్యాయంలో ఏముందో నాకు తెలుసు. కాని, యేసుక్రీస్తు నా రక్షకుడు కాదు. ప్రభువు కాదు! క్రైస్తవం నాకక్కర్లేదు. క్రీస్తుకు నేను వ్యతిరేకినేమీ కాను అనే వేదాంతం కల్పించుకున్నాను. క్రీస్తును నా హృదయంలోకి రానివ్వకుండా నా ఊహలను సమర్థించుకోవటానికి ఎన్నెన్నో తార్కిక వాదనలను తయారు చేసుకున్నాను. యేసుక్రీస్తు ఒక్కడే దేవుడు కాదు. ఏదేవుడిని నమ్మినా ఒకటే. దేవుళ్ళమధ్య పోటీ ఏమిటి? ఏ దేవుడు గొప్పవాడు అని మనకెందుకీ వాదం? అందరూ ఒకటే అనుకుంటే సరిపోతుందిలే అనుకున్నాను. మతాల మార్పిడి తప్పు అని మిషనెరీలతో వాదించాను. దేవుని అవతారాలెన్నెన్నో! యేసుక్రీస్తు ఒక అవతారం అనేంతవరకూ వచ్చాను. మిషనెరీలు నన్నెంతో ప్రేమించారు. నేనెంత విమర్శించినా ఏమి అనేవారు కారు.

వారి దగ్గర ఉన్న పుస్తకాలెన్నో చదివాను. తద్వారా జ్ఞానంవృద్ధి అవుతుంది అనుకున్నాను. యేసును అంగీకరించి క్రైస్తవుణ్ణి అవుతానని నేను కలలోగూడా ఊహించలేదు. కాని, దేవుని సంకల్పం నాపట్ల మరోలా ఉంది. మిషనెరీలు వేలకొలది మైళ్ళువచ్చి భాషనేర్చుకొని ఇక్కడి ప్రజలకు యేసుక్రీస్తు సువార్త బోధిస్తున్నారే? వీరి దీక్ష ప్రశంసనీయం అనుకున్నాను. అప్పుడప్పుడు నాకు అనిపించేది. ఎందుకని వీరెప్పుడూ ఊరి బయట నిమ్నజాతుల మధ్యే ఉండిపోతారు? అది నాకు అర్థంకాలేదు. యేసు అందరికీ ప్రభువంటూ, నిమ్నకులస్తుల మధ్యే ఉండి పని చేస్తారేమిటి? అని అడగాల నిపించేది గాని, ఎవరినీ ఆ ప్రశ్న అడగలేదు.

నాలో అనిర్వచనీయమైన సంఘర్షణ మహబూబ్ నగర్‌లో ఉండగా మొదలైంది. హెచ్.జి. క్రాన్ అనే మిషనెరీతో నాకు సన్నిహిత సహవాసం ఉండేది. ఆయన, నేనూ ప్రతిరోజు

గంటల తరబడి ఆధ్యాత్మిక విషయాలు చర్చించుకొనే వాళ్ళం. ఆయనతో నా సంభాషణ నాకు గొప్ప ఆశీర్వాదంగా పరిణమించింది. జటిలమైన తియాలజీ సత్యాలు కరతలా మలక అయ్యాయి. ఈసందర్భంలో నేనో మాటచెప్పాలి. బైబిలులో తప్పులు పట్టుకుందామని చదివాను. బైబిలే నన్నుచదివి నాలో తప్పులు పట్టుకున్నది. బైబిలు మామూలు పుస్తకమైతేగా! అది దైవావేశం వల్ల కలిగిన లేఖనం. దేవుని ముఖ నిర్గతమైన మాట జీవప్రదం. ఆధ్యాత్మిక శస్త్ర చికిత్సా సాధనం. మిషనరీ లెందరికో తెలుగు నేర్పాను. వారికి తెలుగు పరీక్షలకు సిద్ధపరిచాను. వారికి సంభాషణ, వ్యాకరణం నేర్పాను. యోహాను సువార్తలోని సారంశమంతా వారికినేర్పి, వారిచేత మాట్లాడించాను. మిషను కాంపౌండులోనే కాపురం ఉన్నాము.

ఆ కాంపౌండులో ఒక మిషనరీ, అతని చుట్టూరా కొన్ని క్రైస్తవ కుటుంబాలు, ఒకబడి,ఒకగుడి, ఆసుపత్రి. మిషనరీ చుట్టూ ఉపగ్రహాలు కొన్ని తిరుగుతూ ఉంటాయి. మిషను కాంపౌండు రాజకీయాలు ఒక పట్టాన ఎవరికీ అంతు పట్టవు. మిషనెరీ ఆసరా చూసుకొని కొందరు అధికారం చెలాయించటం, ఒకరి మీద ఒకరు మిషనరీకి చాడీలు చెప్పటం– ఇదంతా చూస్తువుంటే నాకంతా అయోమయంగా కనిపించింది. అయినా క్రైస్తవ సందేశం నా హృదయాన్ని ఆకట్టుకుంది. క్రైస్తవులను సానుభూతితో అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాను. పరాయి దేశం నుంచి వచ్చిన మిషనరీ ఊరికి దూరంగా ఓ బంగళా కట్టుకుంటాడు. అతడికి పనివారు కావాలి. వంటపని, తోటలో పనిచెయ్యాడానికి కొన్ని కుటుంబాలు కాంపౌండులో నివాస మేర్పరచుకొని ఉంటాయి. తరువాత మిషను సంస్థల్లో పనిచేసే ఉపాధ్యా యులు, నర్సులు, డాక్టర్లు అదే కాంపౌండులో కాపుర ముంటారు. నేను వారిమధ్య కొంతకాలం ఉన్నాను.

నారాయణ పేటలో కొన్నాళ్ళు కుటుంబంతో ఉన్నాను. దేవుని వాక్యమనే బైబిలును సునిశితంగా పఠించాను. ఆలోచిస్తూ ఉన్నాను. ఎన్నోవ్యాఖ్యానాలూ చూచాను. బైబిలు సత్యం నన్ను ముద్దాయినిగా నిలబెట్టింది. బైబిలు మామూలు పుస్తకం కాదని, అందులో శక్తిభరితమైన సత్యం ఉందని గ్రహించటానికి కొన్ని సంవత్సరాల కాలం పట్టింది. నారా యణపేటలో క్రాన్ అనే మిషనరీకి తెలుగు నేర్పుతూ ఉన్నాను. ఆ ఊరు ఆర్యసమాజ కేంద్రం. అక్కడ ఉంటూ ఉండగా నాలో అనిర్వచనీయమైన పరివర్తన అంచెల వారిగా వచ్చింది. క్రైస్తవుల బలహీనతలను తీవ్రంగా విమర్శించే నాలో వారిపట్ల ప్రేమ, సానుభూతి కలగ సాగాయి. గ్రామీణ బోధకులతో గంటల తరబడి గడిపే వాడిని. వారు చెప్పేదంతా ఓపికగా వినేవాడిని. వారికి, నాకూ గాఢ స్నేహం ఏర్పడింది. వారి అమాయకతను, క్రీస్తునందలి ప్రేమను గుర్తించాను. నైతికంగా బలహీనులే అయినా క్రీస్తు నీతిని నమ్ముకున్న ఈ ప్రజలపై నాకు ఆదరాభిమానాలు కలుగసాగాయి.

రెండు మూడుసార్లు సైతాను నాలో క్రీస్తుపట్ల లేని పోని అపోహలు పుట్టించాడు. నేను వెళ్ళిపోయేటట్లు చేశారు. అయినా మళ్ళీ వచ్చేశాను. నా అంతరాంత రాలలో తీవ్ర సంఘర్షణ మొదలైంది. యేసుప్రభువులోని అయస్కాంతపు ఆకర్షణ ఒక చెంప, నా బంధుమిత్రా దులపై మమకారం ఒక చెంప. ఈ విధంగా నాలో ద్వంద యుద్ధం మొదలైంది. యేసుక్రీస్తు నన్ను పూర్తిగా కోరుతున్నాడు. నేనాయనకు సంపూర్ణంగా వశమైపోతే నా బంధువులకు దూరమైపోతాను. అటా ఇటా ఎటూ తోచని పరిస్థితి ఏర్పడింది. ఒకరోజు ఊరి బయటికి వ్యాహ్యాళిగా ఓ గట్టుపైకి ఎక్కి వెళ్ళాను. ఎంతోసేపు అక్కడే కూర్చుండిపోయి తీవ్రంగా తలపోశాను. క్రీస్తును అంగీ కరిస్తే వచ్చే నష్టాలు, నిరాకరిస్తే వచ్చే కష్టాలు అంచనా వేసుకున్నాను. బంధువులు, బలగమూ నన్ను హేళన చేస్తారు. నిమ్న జాతులలో కలిసిపోయానని ఆడిపోసు కుంటారు. వారితో కలిసిపోతే తప్పేమిటి? రాజకీయా లలోనైతే ఇలాంటి త్యాగానికి గొప్ప పేరొస్తుంది. కాని క్రీస్తు విషయంలో ఇది ఒక నిందగా పరిణమిస్తుంది. ఎందరో రాజకీయ నాయకులు నిమ్నజాతులలో తిరిగి గొప్ప నాయకులయ్యారు. కాని క్రీస్తు కోసం ఇది నాకు మోయవలసిన సిలువ అయింది. అయితే మటుకేం? క్రీస్తుకోసం నిమ్నజాతివాన్నే అవుతాను. **(సశేషం)**

# లోకంతీరు

(పుట్టుక చావు మధ్య సంబరం)

## మరణము (చావు)

**బ్రదికి యుండువారు తాము చత్తురని ఎరుగుదురు. అయితే చచ్చిన వారు ఏమియు ఎరుగరు; వారి పేరు మరువబడి యున్నది, వారికిక ఏ లాభమును కలుగదు. వారిక ప్రేమింపరు, పగపెట్టుకొనరు, అసూయ పడరు, సూర్యుని క్రింద జరుగు వాటిలో దేనియందును వారికిక నెప్పటికిని వంతు లేదు" ప్రసంగి 9:5,6.**

దేవుడు మనుష్యులకు అనుగ్రహించిన ఆయుష్షును పూర్తిగా అనుభవించకుండానే మనుష్యులు అర్థాంతరంగా చనిపోవడానికి కారణం వారి క్రియల ఫలితమే అని చెప్పవచ్చును. సామెతలు 11:4 చూచినట్లయితే "నీతి మరణము నుండి రక్షించును" అని వ్రాయ బడి ఉంది. అలాగే 11:19లో "దుష్టక్రియలు విడువక చేయువాడు తన మరణమునకే చేయును" అని వుంది. కాబట్టి దేవుడు తన కొరకు ఏర్పరచుకొని, తన కొరకు జీవించా లని భూమి మీద జన్మింప చేసిన మనిషి, దేవుడు తనకిచ్చిన స్వేచ్ఛని దుర్వినియోగం చేస్తూ, ఈ భూమి మీద వారి కొరకు వివిధ తంత్రములు కల్పించుకొని (ప్రసంగి 7:29) దేవుడు వారికి అనుగ్రహించిన ఆయుష్షును తగ్గించుకొని దేవునికి దూరమవుతూ మరణానికి దగ్గర అవుతున్నారు.

**చావు**

**ఏలయనగా నేల నుండి నీవు తీయబడితివి; నీవు మన్నే గనుక తిరిగి మన్నైపోదువని చెప్పెను (ఆది.3:18)**

ఈ సృష్టి ఆరంభము మొదలుకొని ఈ భూమి మీద జన్మించిన వారిలో మొదటగా చనిపోయిన కయీనూ నుండి ఈ రోజు వరకు కోటాను కోట్ల మంది మరణించారు. మరణించిన వారిలో మహామహులు ఉన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించిన వారు, అత్యంత ధనవంతులు కూడా మరణించారు. ప్రసంగి 9:5లో వ్రాయబడిన ప్రకారము "బ్రదికి యుండువారు తాము చత్తురని ఎరుగుదురు. అయితే చచ్చిన వారు ఏమియు ఎరుగరు. వారి పేరు మరువబడియున్నది" భూమి మీద మరణించిన వారి పేరు మరువబడుతుందని చెప్పబడింది.

కాబట్టి బ్రతికియుండగా మనుష్యులు తమ ఘనత కోసం, పేరు ప్రఖ్యాతుల కోసం పడే పాట్లు అన్నీ వ్యర్థములు అని తాము బ్రతికియున్నంత కాలములో ఒక్కసారి కూడా అనుకోకపోవడానికి కారణం, వారు తాము చనిపోతాము అన్న విషయాన్ని గుర్తుంచు కోకపోవడం వల్లనే.

ఎవరైనా ఒక వ్యక్తి కొద్ది కాలంలో చనిపోతాడని తెలిస్తే అతని మానసిక స్థితి ఎలా ఉంటుంది? అతను సంతోషంగా ఉండ గలడా? భవిష్యత్తు కోసం ప్రణాళికలు వేసు కుంటూ ఆస్తులు కూడబెట్టుకోడానికి ఆసక్తి కనబరుస్తాడా? స్నేహితులతో కలిసి సరదాగా సంతోషంగా గడపటానికి ఇష్టపడతారా? ఉద్యోగం చేయాలనో, వ్యాపారం చేయాలనో కోరుకుంటారా? మంచి మంచి బట్టలు కొనుక్కోవాలని, సూటు బూటు వేసుకొని తిరగాలని కోరుకుంటారా? ఏమి కోరుకోరు. తాను చనిపోతాను కదా అని మానసికంగా కృంగిపోతారు. అలాంటప్పుడు ఈ లోకంలో అన్నీ సంపాదించుకొనేవారు చనిపోము కదా అని సంపాదించుకుంటున్నారా? కొద్ది రోజుల్లో చనిపోయే వ్యక్తి యొక్క మానసిక స్థితికి ఎప్పుడో చనిపోతాము అన్న వ్యక్తి యొక్క మానసిక స్థితికి ఎంతో తేడా కనిపిస్తుంది కదా!

**(సశేషం)**

## -: పాఠకులకు గమనిక :-

ఫేస్‌బుక్, ఆన్‌లైన్ తెలుగుబైబిల్ వెబ్‌సైట్, బైబిల్ క్విజ్ ద్వారా ఒక సంవత్సరం పాటు ఉచితంగా పత్రిక పొందుతున్న పాఠకులకు సంవత్సరం ముగిసిన వెంటనే వారికి పత్రిక నిలిపివేయడం జరుగుతుంది. కాబట్టి ముందుగానే సంవత్సర చందా రూ.200/- కట్టి రెన్యువల్ చేసుకోవడం ద్వారా 2 సంవత్సరాలు పత్రిక పంపబడుతుంది. పాఠకులు సహృదయంతో అర్థం చేసుకొని వెంటనే సంవత్సర చందా పంపగలరు -ఎడిటర్

## పాఠకుల పేజి

'పరిశుద్ధత' పత్రికలో **'పాఠకుల పేజీ'** అనే శీర్షిక ప్రారంభించుచున్నాము. ఈ పేజీ పూర్తిగా పాఠకులకు కేటాయించబడినది. ఈ పేజీలో మీ కుటుంబ సభ్యుల యొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు వేడుకలకు సంబంధించి వారికి పత్రికా ముఖంగా శుభాకాంక్షలు తెలియజేయవచ్చును. మీ కుటుంబంలోని యువతీ యువకుల వివాహ సంబంధ సమాచారం అలాగే సువార్త సభల సమాచారం, పదవీ విరమణ సమాచారం, జ్ఞాపకార్ధ కూడికల సమాచారం కూడా పంపవచ్చు. పత్రిక గురించి మీరు వ్రాసే ఉత్తరాలు కూడా ఈ శీర్షికలో ప్రచురించబడతాయి. అయితే ఈ అవకాశం ఉపయోగించదలుచుకునే వారు చందాదారులై ఉండాలి. పత్రికకు కట్టిన చందా మొత్తాన్నిబట్టి వారికి స్థలం కేటాయించబడుతుంది. సంవత్సర చందాదారులకి పేజీలో 1/4, రూ. 500 కట్టిన వారికి 1/2 పేజీ, రూ. 1000 కట్టిన వారికి ఫుల్ పేజీ కేటాయించబడును. రూ. 2000 కట్టిన వారికి టైటిల్ (కలర్) లోపలి పేజీలో 1/2 పేజి. రూ.5000 కట్టిన వారికి టైటిల్ లోపలి ఫుల్ పేజీ కేటాయించబడును. ఈ అవకాశం సంవత్సరంలో ఒక్కసారి మాత్రమే ఉచితంగా ఇవ్వబడు తుంది. ప్రతినెలా 5వ తేదీ తర్వాత తేదీలలోని సంధర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే మీ ఫోటోని **Whatsapp** ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి.


## ఇంటర్నెట్‌లో తెలుగు బైబిల్

**మీరు ఎక్కడున్నా సరే, మీ స్మార్ట్ ఫోన్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్‌లలో తెలుగు బైబిల్ చూడవచ్చును. అంతేకాక తెలుగు-ఇంగ్లీషు ప్యారలల్ బైబిల్, తెలుగు ఆడియో బైబిల్, తెలుగు బైబిల్ ఎన్‌సైక్లోపీడియా, తెలుగు ఆడియో, వీడియో పాటలు, తెలుగు పాటల రచనలు, అద్భుత సాక్ష్యములు, తెలుగు క్రైస్తవ సినిమాలు, బైబిల్ వాల్‌పేపర్స్, తెలుగు క్రైస్తవ పుస్తకములు, క్రైస్తవ వివాహ వేదిక, మీ ప్రార్థన అవసరతల కొరకు ప్రార్థనా గది... ఇంకా మరెన్నో మీ కోసం... నేడే దర్శించండి... www.onlinetelugubible.net**


**www.onlinetelugubible.net**

## ఈ నెల ప్రశ్న -నవంబర్-2017

**గొల్యాతు సహోదరుని చంపినది ఎవరు?**

(2సమూయేలు)

(రెఫరెన్సు తప్పని సరిగా ఉండాలి)




మీ జవాబు ఈ నెల 20వ తేదీ లోపు మీ పేరు, పత్రిక సీరియల్ నంబరుతో 9440217726 నంబరుకి **SMS** ద్వారా పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో 'లక్కిడిప్' ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ.125/- లు విలువ చేసే **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అనే 1000 పాటలు ఉన్న పుస్తకము బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం **'చందాదారులకు మాత్రమే'**. అనగా చందా చెల్లించిన వారు మాత్రమే ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 20వ తేది లోపు చందా చెల్లించే వారు కూడా పాల్గొనవచ్చును.

**అక్టోబర్ నెల ప్రశ్నకు జవాబు పంపించిన వారు**

జవాబు : సెల్సహు (1సమూయేలు 10:2)

1) యన్. ప్రేమలత, కడప
2) కె.లక్ష్మీప్రియ, ఒంగోలు
3) శ్రీ ఆర్. ఇన్నయ్య, గుంతకల్, అనంతపురం జిల్లా
4) శ్రీమతి వి.శారాభాయి, భీమవరం,
5) శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ, కృష్ణాజిల్లా
6) యం. విక్టోరియారాణి, యర్రగొండపాలెం, ప్రకాశంజిల్లా
7) శ్రీ టి. చిన్నా, గొల్లపాలెం, మల్కీపురం (మం), తూ.గో.జిల్లా
8) శ్రీమతి వై.కె. సత్యసారధి, హైదరాబాద్
9) శ్రీమతి జయమ్మ లాబాను, గుంతకల్లు
10) శ్రీ పి.చిన్నారావు,విజయవాడ, కృష్ణాజిల్లా
11) సూజన్ ప్రిన్సి, జడ్చర్ల
12) కె. యెషయా, రామగోపాలపురం, ప్రకాశంజిల్లా
13) పి. దేవదానం, పెదదోర్నాల, ప్రకాశంజిల్లా
14) జి. రోజమ్మ, ప్రసాద్‌నగర్, వేటపాలెం, ప్రకాశంజిల్లా
15) యం.శ్రీకర్‌కుమార్, జుజ్జూరు, కృష్ణాజిల్లా
16) కె. జయరాములు, కాకినాడ, ప.గో.జిల్లా

**బైబిల్ క్విజ్ - 34 ప్రశ్నలకు జవాబులు వ్రాసిన వారు :**

1) **కె.సుభద్ర,** కస్తూరిభాపేట, విజయవాడ, కృష్ణా జిల్లా
2) **యం.విక్టోరియారాణి,** గోళ్ళవిడిపి, యర్రగొండపాలెం
3) **పి. చిన్నారావు,** విజయవాడ, కృష్ణా జిల్లా
4) **కె. లక్ష్మిప్రియ,** ఒంగోలు, ప్రకాశం జిల్లా
5) **వి. సూజన్** ప్రిన్సి, జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా
6) **ఆర్. ఇన్నయ్య,** గుంతకల్, అనంతపురం జిల్లా
7) **ఆర్. జయమ్మలాబాను,** గుంతకల్, అనంతపురంజిల్లా
8) **కె. జయరాములు,** కాకినాడ, ప.గో.జిల్లా
9) **టి. చిన్నా,** గొల్లపాలెం, మల్కీపురం (మం), తూ.గో.జిల్లా
10) **శ్రీమతి వి. శారాభాయి,** భీమవరం, ప.గో.జిల్లా
11) **శ్రీమతి ఎన్. ప్రేమలత,** కడప
12) **జి. రోజమ్మ,** ప్రసాద్‌నగర్, వేటపాలెం, ప్రకాశంజిల్లా
13) **యం.శ్రీకర్‌కుమార్,** జుజ్జూరు, వీరులపాడు(మం), కృష్ణాజిల్లా
14) **పి. మహేష్‌బాబు,** కంభం, ప్రకాశంజిల్లా
15) **పి. దేవదానం,** పెదదోర్నాల, ప్రకాశంజిల్లా
16) **కె. వాణికుమారి,** చీరాల, ప్రకాశంజిల్లా
17) **కె. స్వప్నికరాగిణి,** మార్కాపురం, ప్రకాశంజిల్లా
18) **వి. శ్యామిలిసౌజన్య,** బెస్తవారిపేట, ప్రకాశంజిల్లా

లక్కిడిప్ ద్వారా **"నా చిత్తానుసారుడు"** అను పుస్తకమును బహుమతిగా పొందిన వారు :

**పి. దేవదానం,** పెదదోర్నాల, ప్రకాశంజిల్లా

## బైబిల్ క్విజ్ - 34 జవాబులు

**1.** చెడుపనులు (కీర్తనలు.92:7) **2.** ఆకాశమునందు (93:4) **3.** తన స్వాస్థ్యమును (94:14) **4.** నలుబది ఏండ్ల కాలము (95:10) **5.** తన విశ్వాస్యతనుబట్టి (96:13) **6.** ఆనందము (97:11) **7.** నదులు (98:8) **8.** మోషే, అహరోను (99:6) **9.** సంతోషముతో (100:2) **10.** నిర్దోషమార్గమందు నడుచువారు (101:6) **11.** దిక్కులేని దరిద్రుల (102:17) **12.** గడ్డివలె (103:15) **13.** ద్రాక్షారసము (104:15) **14.** 105:19 **15.** దాతానును (106:17) **16.** సత్తువగల భూమిని (107:34) **17.** మనుష్యుల (108:12) **18.** ప్రతికారము (109:20) **19.** మెల్కీసెదెకు (110:4) **20.** అన్యజనుల (111:6)

లక్కిడిప్ ద్వారా **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అను పాటల పుస్తకమును బహుమతిగా పొందిన వారు :

**యం. శ్రీకర్‌కుమార్, జుజ్జూరు, కృష్ణాజిల్లా**



# అక్షరయజ్ఞం

## బైబిల్ క్విజ్ - 35

కీర్తనలు 112 నుండి 131 వరకు



శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్

1. ఎవరి ఆశ భంగమైపోవును?(112 అ)
2. ఆయన నేలనుండి ఎవరిని లేవనెత్తువాడు? (113 అ)
3. ఆయన దేనిని నీటిఊటలుగా చేయును? (114 అ.)
4. భూమిని ఆయన ఎవరికిచ్చియున్నాడు? (115 అ.)
5. యెహోవా భక్తుల మరణము ఆయన దృష్టికి ఎటువంటిది? (116 అ.)
6. ఆయన విశ్వాస్యత ఎప్పటి వరకు నిలుచును? (117అ.)
7. ఎవరి గుడారములలో రక్షణను గూర్చిన ఉత్సాహ సునాదము వినబడును? (118 అ.)
8. 'నీ వాక్యము నా పాదములకు దీపము' రెఫరెన్స్? (119 అ.)
9. 'నేను కోరునది -----'. పూరించుము (120)
10. 'యెహోవాయే నిన్ను కాపాడువాడు. రెఫరెన్స్? (121 అ)
11. దేని క్షేమము కొరకు ప్రార్థన చేయాలి? (122 అ.)
12. ఎవరి తిరస్కారము తమ మీదికి అధికముగా వచ్చెనని కీర్తనాకారుడు అనుచున్నాడు? (123 అ.)
13. భూమ్యాకాశములు సృజించిన యెహోవా నామము వలన మనకు ఏమి కలుగుచున్నది? (124 అ.)
14. భక్తిహీనుల రాజదండము ఎవరి స్వాస్యము మీద ఉండదు? (125 అ.)
15. యెహోవా మన కొరకు ఏమి చేసియున్నాడు? (126 అ.)
16. ఎవరు నిద్రించుచుండగా ఆయన వారికిచ్చుచున్నాడు? (127 అ.)
17. యెహోవా ఎక్కడ నుండి ఆశీర్వదించును? (128 అ.)
18. ఎవరు కట్టిన త్రాళ్ళు యెహోవా తెంపియున్నాడు?(129 అ.)
19. యెహోవా యొద్ద ఏమి దొరుకును? (130 అ.)
20. ఇది మొదలుకొని నిత్యము యెహోవా మీదనే ఆశపెట్టు కొనుమని కీర్తనాకారుడు ఎవరికి చెప్పున్నాడు? (131 అ.)

### -: గమనిక :-

మీ జవాబులను **SMS/Whatsapp** ద్వారా కూడా పంప వచ్చును. **SMS/Whatsapp** ద్వారా పంపేవారు మీ పేరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరుతో **"బైబిల్‌క్విజ్ - 35"** అని టైపు చేసి, ప్రశ్న నంబరు, జవాబు, బైబిల్ రెఫెరెన్సుతో జవాబులన్నీ ఒకే మేసేజ్‌లో 9440217726 నంబరుకు పంపాలి. పోస్టుకార్డు లేదా ఎన్వలప్ కవరు ద్వారా జవాబులు (తెల్లపేపరు మీద, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరు, మీ ఫోన్ నంబరు వ్రాసి) పంపదలచిన వారు ఈ నెల 20వ తేదిలోపు **పరిశుద్ధత-బైబిల్ క్విజ్, పోస్ట్‌బాక్స్ నెం.28, ఒంగోలు-523001** అడ్రసుకు పంపగలరు.

**అన్ని ప్రశ్నలకు సరైన జవాబులు వ్రాసిన వారిలో ఒకరికి**
**"నా కుమారి"**
**అను పుస్తకము (వెల రూ. 60 /-) లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసి ఉచితంగా పంపబడును**

### సీరియల్ నంబరు

మరియు మీ

### ఫోన్ (మొబైల్) నంబరు

తప్పని సరిగా వ్రాయాలి. లేనిచో జవాబులు అంగీకరించబడవు.

## చందాదారుల వివరాలు

| | |
|---|---|
| శ్రీమతి పి. అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా | రూ. 1,200 |
| శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ | రూ. 1,000 |
| కుమారి జయదేవి, గుంటూరు | రూ. 1,000 |
| శ్రీమతి ఆర్. జయమ్మలాబాను, గుంతకల్ | రూ. 1,000 |
| శ్రీమతి రత్నకుమారి, కరీంనగర్ | రూ. 500 |
| శ్రీ పరుసు వెంకటరావు, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ పి. యేసుబాబు లోకేష్, ఎర్రంపల్లి, ప.గో.జిల్లా | రూ. 500 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 500 |
| కుమారి లీనా, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ వి. యోహాను, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 500 |
| శ్రీమతి కె.లూధియ, గోగులమూడి, గుంటూరుజిల్లా | రూ. 500 |
| శ్రీ యం. నిర్మల్‌కుమార్, అనంతపురం | రూ. 500 |
| పాస్టర్ పి. సత్యానందం, మౌలాలి, హైదరాబాద్ | రూ. 300 |
| పాస్టర్ జి. నల్లయ్య, కందుకూరు, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ కె. సురేష్, ఉప్పరపల్లె, కడప జిల్లా | రూ. 300 |
| శ్రీ టి. నాగరాజు, చీమకుర్తి, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ ఐ. అనిల్‌కుమార్, కాకినాడ, తూ.గో.జిల్లా | రూ. 300 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం (సెప్టెంబర్-17) | రూ. 300 |
| శ్రీ కె. ఉజ్జీవరాజు, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 250 |
| శ్రీ ఆర్. ఇన్నయ్య, గుంతకల్లు | రూ. 200 |
| శ్రీ టి. చిన్నా, మల్కీపురం, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి బి. ప్రేమలత, కడప | రూ. 200 |
| శ్రీమతి కె. వాణికుమారి, చీరాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ డి. సుమన్, రుద్రాంగి, కరీంనగర్‌జిల్లా | రూ. 200 |
| పాస్టర్ పి. కొర్నేలి, మామిళ్ళపల్లి, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి జి. లీలారాణి, ఒంగోలు, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ బి. నాగభూషణం, వెంకటగిరి, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, పెదదోర్నాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| కుమారి కె. లక్ష్మిప్రియ, ఒంగోలు | రూ. 200 |
| శ్రీ కె. దుర్గాప్రసాద్, రాజమండ్రి | రూ. 200 |
| కుమారి యం. విక్టోరియారాణి, యర్రగొండపాలెం | రూ. 200 |
| శ్రీ పి. గిద్యోను, నేరేడ్‌మెట్, హైదరాబాద్ | రూ. 200 |
| శ్రీ కె. సందీప్‌తేజ, సూళ్ళూరుపేట, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ వై. జోసఫ్, భీమవరం, ప.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి.నిర్మలశాంసన్, వెలిగండ్ల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి కె. ప్రేమారూత్, గుంటూరు | రూ. 200 |
| శ్రీ కె. జెకర్యా, నర్సీపట్నం, విశాఖపట్నంజిల్లా | రూ. 200 |
| కుమారి షెఫేలా, దొనకొండ, ప్రకాశం జిల్లా | రూ. 200 |
| శ్రీమతి యం. అరుణకుమారి, విశాఖపట్నం | రూ. 200 |
| శ్రీ కె. యెషయా, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి. సుమలత, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి ఎన్. సరోజిని, నెల్లూరు | రూ. 200 |
| శ్రీమతి జి. రోజమ్మ, చీరాల, ప్రకాశం జిల్లా | రూ. 200 |
| శ్రీమతి సి.హెచ్. పుష్పారాణి, కాకినాడ | రూ. 200 |
| శ్రీ కె. లాజరస్, కొయ్యగూడెం, ప.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీ యం.శ్రీకర్‌కుమార్, జుజ్జూరు, కృష్ణాజిల్లా | రూ. 200 |
| శ్రీ ఆర్. శ్రీనివాస్, రావులపాలె, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 200 |
| శ్రీ కొట్టె కమల్, శ్రీరాంపురం, ఆదిలాబాద్ | రూ. 150 |
| పాస్టర్ జె. జయరాములు, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ ప్రకాశం, నారాయణపురం, వరంగల్‌జిల్లా | రూ. 150 |
| శ్రీ కె.జె. జ్యోతిరాజ్, మార్కాపురం | రూ. 150 |
| శ్రీ పి. ఆనంద్‌సాగర్, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ వి.ఎ.యన్.ప్రసాద్, జద్చర్ల | రూ. 150 |
| పాస్టర్ టి. విజయపాల్, నరసరావుపేట | రూ. 150 |
| శ్రీమతి బి. ఎస్తేర్‌రాణి, గోగులమూడి, గుంటూరు జిల్లా | రూ. 150 |
| పాస్టర్ టి. ఆదాము, శంకవరప్పాడు, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| శ్రీమతి బి. కళ్యాణి, బెంగుళూరు | రూ. 150 |
| పాస్టర్ ఎ మత్తయ్య, వినుకొండ, గుంటూరు జిల్లా | రూ. 150 |
| శ్రీ పి. చిన్నారావు, విజయవాడ, కృష్ణాజిల్లా | రూ. 150 |
| శ్రీమతి పి. విజయలక్ష్మి, ఎర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా | రూ. 150 |
| పాస్టర్ బి. నెహెమ్యా, చిన్నగంజాం, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| శ్రీ టి. సునీల్‌కుమార్, కోవెరపాలెం, నెల్లూరుజిల్లా | రూ. 150 |
| శ్రీమతి వై. కెజియాసత్యసారధి, హైదరాబాద్ | రూ. 150 |
| వి. మేరినిర్మల, మెట్రోపాలిటన్ మిషన్, విజయవాడ | రూ. 150 |
| పాస్టర్ బి. జకర్యా, రావిపాడు, ప్రకాశం జిల్లా | రూ. 100 |

**అక్టోబరు నెలలో చందాకట్టిన వారు**

| | |
|---|---|
| శ్రీ ఆర్. శ్రీనివాస్, రావులపాలె, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 200 |
| శ్రీమతి యం. పుల్లమ్మ, కడప | రూ. 300 |
| పేరు తెలీదు (బ్యాంక్ అకౌంట్ ద్వారా 12వ తేది) | రూ. 400 |

**మనియార్డరు ద్వారా, నెట్ బ్యాంకింగ్ ద్వారా డబ్బు ట్రాన్స్‌ఫర్ చేసిన వారు తప్పని సరిగా మాకు ఫోన్ చేసి తెలియజేయాలి. లేనిచో వారి పేరు చందాదారుల లిస్టులో ఉండదు. చందాకట్టిన వారిలో ఎవరి పేరైనా లేనిచో దయచేసి 9440217726 నంబరుకి ఫోన్ చేయమని కోరుచున్నాము**